

మోదీని గద్దె దింపేద్దాం

కార్మిక, కర్షక సంఘాల పిలుపు



ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక, కర్షక సంఘాల నాయకులు



రైతు సంఘాల నాయకుల ర్యాలీ

అనంతపురం కల్చరల్/విద్య, ఫిబ్రవరి 16: ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలమైన మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని కాపాడుకుందామని కార్మిక, కర్షక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక సంఘాల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం నగరంలో ఆటోలు, అంబులెన్సు డ్రైవర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. మరోవైపు సంయుక్త కిసాన్ మోర్చా, సీపీఐ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నగరపాలిక కార్యాలయం నుంచి క్లాక్ టవర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. క్లాక్‌టవర్ వద్ద అన్ని సంఘాలవారు కలిసి.. ఐక్యంగా బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ, కార్మికుల శ్రమను దోచుకుంటోందని అన్నారు. రైతులకు నష్టదాయకంగా ఉన్న నల్లచట్టాలను రద్దు చేయాలని ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని అన్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా అన్యాయం చేసిందని విమర్శించారు. ప్రశ్నించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షం మోదీ ముందు మోకరిల్లుతున్నాయని విమర్శించారు. అందుకే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడి మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలనే నినాదంతో ఉద్యమిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి, ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, ఐఎఫ్‌టీయూ యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

తాడో పేడో తేల్చుకుంటాం: ఏపీ జేఏసీ



డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఏపీ జేఏసీ నేతలు

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 16: సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని అడిగి అడిగి ఓపిక నశించిందని, ఇక తాడోపేడో తేల్చుకుంటామని ఏపీ జేఏసీ నాయకులు అన్నారు. ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూనే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, కార్మికుల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయం ముందు శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో వారు నిరసన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూడో రోజు ఆందోళనలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ జిల్లా ఛైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి సీపీఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే 12వ పీఆర్సీ ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆర్జిత సెలవులను వెంటనే అమలు పరచాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలతో పాటు డీఆర్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27వ తేదీ వరకూ దశల వారీగా ఉద్యమాలు చేస్తూనే ఉంటామని అన్నారు. అంతలోపు ప్రభుత్వం దిగి వచ్చి ఏపీ జేఏసీతో చర్చలు జరిపి న్యాయం చేయాలనిన్నారు. లేదంటే 27వ తేదీన చలో విజయవాడ నిర్వహించి సత్తా చూపుతామని హెచ్చరించారు.

ఛే... మిర్చి..!

దిగుబడి లేదు.. ధర లేదు

తెగుళ్లతో పడిపోయిన ఫలసాయం

మార్కెట్‌లోకి గుజరాత్ పంట

స్థానిక దిగుబడులకు శరాఘాతం



మిర్చి ఫలసాయం

నిరుడు క్వింటా మిర్చి ఏరకమైనా.. రూ.40 వేల నుంచి రూ.50 వేల పైచిలుకు ధర పలికింది. ఈ సంవత్సరం మిర్చి రకాన్ని బట్టి క్వింటానికి రూ.10 వేల నుంచి రూ.30 వేల మధ్య పలుకుతోంది. దిగుబడులు తగ్గిపోవడం, ధరలు పతనం కావడంతో రైతులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. డబ్బీ, కడ్డీ, గుంటూరు రకం మిర్చి ధర తగ్గుదల తక్కువగా ఉంది. కానీ సింజెంటా, సీడ్ రకాల ధరలు ఘోరంగా పతనమయ్యాయి. మిర్చిని పండించని గుజరాత్ రాష్ట్ర రైతులు ఈ సంవత్సరం భారీగా మిర్చిని సాగుచేశారు. అక్కడ భారీ దిగుబడులు వచ్చాయి. ఆ స్టాక్ మార్కెట్‌లోకి వచ్చిపడటంతో స్థానిక ఫలసాయాలకు రేటు దక్కకుండాపోతోందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

పడిపోయిన ధరలు



ఎండు మిర్చిని ప్రాసెస్ చేస్తున్న వ్యవసాయ కూలీలు

అనూహ్య పరిస్థితులు..

కిందటేడు మిర్చి దిగుబడి బాగా వచ్చింది. దీంతో ఈసారి నల్లరేగడి రైతులు మిర్చి సాగుకు మొగ్గుచూపారు. నవంబరు నెలలో పంటను బ్లాక్ త్రిప్స్, ఎర్రదోమ, నల్లి ఆశించి పూతను దెబ్బతీశాయి. ఆ ప్రభావం దిగుబడిపై దారుణంగా చూపింది. నల్లరేగడి నేలల్లో ఓ మోస్తరు దిగుబడి వచ్చింది. ఎకరానికి 6 నుంచి 8 క్వింటాళ్ల వరకు పంట దక్కింది. ఎర్రరేగడి నేలల్లో నాలుగైదు క్వింటాళ్లకే పరిమితమైంది. సాధారణంగా దిగుబడులు తగ్గితే ధరలు పెరుగుతాయి. కానీ గుజరాత్ దిగుబడులు ఆ పరిస్థితి లేకుండా చేశాయి. ఎకరానికి 20 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుందని రైతులు ఆశించగా, 4 నుంచి 8 క్వింటాళ్లకే పరిమితమైంది. పైగా దోమపోటు కారణంగా తెల్లబారిన, నాసి రకం మిర్చి చేతికి వచ్చింది. దీంతో కూలీలను పెట్టి రైతులు నాసులను ఏరివేయిస్తున్నారు.



ధర తగ్గిపోయింది..

నాకున్న మూడెకరాల పొలంలో సింజెంటా 2043 రకం మిర్చి పంట పెట్టాను. దిగుబడులు చేతికి వచ్చే సరికి రేటు భారీగా తగ్గిపోయింది. క్వింటా రూ.15 వేల నుంచి రూ.16 వేలకు పడిపోయింది. చీడల కారణంగా దిగుబడి తక్కువగా ఉంది. ఈసారి ఆదాయం వచ్చేలా కనిపించడం లేదు.

\- నారాయణస్వామి, గొల్లలదొడ్డి

రూ.1.30 లక్షలతో కొన్నాం..

సింజెంటా సీడ్ రకం మిర్చి విత్తనం కేజీకి రూ.1,30,000 ఖర్చుచేశాను. ఎకరానికి 15 క్వింటాళ్ల నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఆశించాను. కానీ ఎకరాకు 5 క్వింటాళ్లే వచ్చింది. ఎర్ర రేగడి నేలల్లో మిర్చి వేసిన రైతులకు ఈసారి నష్టాలు ఎక్కువగా ఉన్నాయి.



\- మల్లికార్జున, పులగుట్టపల్లి

దిగుబడి తగ్గడం.. ధరలు పతనం కావడంతో మిర్చి రైతులకు కోలుకోలేని దెబ్బ పడుతోంది. మంచి దిగుబడులు వస్తాయని భావించిన రైతులు, కాపు తగ్గడంతో దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. దీనికితోడు మార్కెట్‌లో ధరలు క్రమంగా తగ్గుతున్నాయి. గత ఏడాది అధిక దిగుబడులు వచ్చాయి. రేటు కూడా ఎక్కువగానే పలికింది. దీంతో ఈ ఏడాది ఎక్కువ మంది రైతులు మిర్చి సాగు చేశారు. నవంబరులో బ్లాక్ త్రిప్స్, ఎర్రదోమ కారణంగా పూత దెబ్బ తినింది. ఆ ప్రభావం దిగుబడిపై పడింది.



ఫలసాయం తగ్గినా, ధరైనా బాగుంటుందని భావించారు. కానీ గుజరాత్ నుంచి వచ్చిపడ్డ మిర్చి దిగుబడులు ఆ ఆశలపైనా నీళ్లు చల్లాయి. తెగుళ్ల కారణంగా వచ్చిన కాస్త దిగుబడీ నాణ్యత లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. వ్యాపారులు అణాకాణీకి అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - గుంతకల్లు

నాణ్యతను బట్టి కనిష్ఠ, గరిష్ఠ ధరలు ఇలా ఉన్నాయి

మిర్చి రకం	గత సం. ధర క్వింటానికి	ప్రస్తుత ధర క్వింటానికి
సింజెంటా 3045	రూ.50,000-56,000	రూ.18,000-20,000
సింజెంటా 3053	రూ.45,000-50,000	రూ.18,000-22,000
సింజెంటా 2043	రూ.40,000-50,000	రూ.18,000-24,000
డబ్బీ రకం	రూ.55,000--60,000	రూ.45,000-55,000
కడ్డీ బ్యాడిగ రకం	రూ.45,000-60,000	రూ.30,000-40,000
5531 గుంటూరు రకం	రూ.20,000-23,000	రూ.14,000-15,000
బ్యాడిగ	రూ.55,000-60,000	రూ.35,000-36,000
వేద గుంటూరు	రూ.45,000-50,000	రూ.18,000-20,000

ప్రయోజనం లేదు..



నాకున్న ఆరెకరాలలో సింజెంటా 4088 రకం మిర్చి పంట పెట్టాను. మోస్తరు దిగుబడి వచ్చింది. కానీ రేటు సగానికి తగ్గిపోవడంతో పెద్దగా ఉపయోగం లేకుండాపోయింది. ఎర్రనల్లి, దోమపోటు కారణంగా దిగుబడులు బాగా తగ్గాయి. రేటు కూడా తగ్గడంతో ఈసారి నష్టాలపాలయ్యాం.

\- సుధాకర్ నాయుడు, గొల్లలదొడ్డి



మిర్చి కమతం

ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధానాధికారి ముఖేష్ కుమార్

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 16: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని జిల్లా అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడారు. కలెక్టరేట్‌లో జరిగిన ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టరు గౌతమి, ఎస్పీ అన్బురాజన్, జేసీ కేతన్‌గార్గ్ తదితరులు పాల్గొన్నారు. ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ.... ఇంకా ఓటర్ల జాబితాకు సంబంధించి ఫారం 6,7,8లపై ఫిర్యాదులుంటే వెంటనే వాటిని పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల విధులపై అధికారులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో తగిన వసతులు కల్పించాలని, నోటిఫికేషన్ వచ్చేలోపు కీలకమైన ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని, అక్రమ మద్యం, డబ్బును అరికట్టాలని సూచించారు. కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ మేఘస్వరూప్, ఆర్డీఓలు గ్రంధి వెంకటేష్, రాణిసుస్మిత, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టరు, ఎస్పీ, జేసీ

షాడో పాలన !

జడ్పీ జనరల్ బాడీ తీర్మానాల అమలేదీ?

- పూచిక పుల్ల మాదిరి చూస్తున్న అధికారులు
- కలెక్టరేట్ నుంచే 'కార్యనిర్వాహకం'...?
- ఏ బిల్ చేయాలన్నా... అక్కడి నుంచే ఆదేశాలు
- బిల్లులకు రాత్రి 11.30 గంటల సమయంలో పేమెంట్
- కలెక్టరేట్‌లో ఓ ఉన్నతాధికారి షాడోలో జడ్పీ పాలన

జడ్పీ పాలకవర్గం చేసిన తీర్మానాలు కొందరు అధికారుల అడ్డగోలుతనంతో అమలుకు నోచుకోకున్నా యి. సర్వసభ్య సమావేశాల్లో అధికారుల సమక్షంలోనే చర్చించి తీర్మానాలు చేసినా ఫలితం లేకుండాపోతోంది. జడ్పీ కొందరు ఉన్నతాధికారులు అడ్డ గోలు పాలనకు తెరలేపడమే ఇందుకు కారణం. పాలకవర్గ నిర్ణయాలను తుంగలో తొక్కి, తాము చెప్పిందే వేదం, చేసిందే శాసనం అన్నట్టుగా మార్చేశారు.

\- అనంతపురం విద్య



సెక్షన్‌లో నడవకుండా పైస్థాయిలో ఆమోదం పొంది బయటకు వచ్చిన ఏఓల డెప్యుటేషన్ ఆర్డర్ కాపీ

ఎవరి కోసం..?

జడ్పీ పాలనంతా గత కొన్ని మాసాలుగా కలెక్టరేట్ నుంచి కొందరు నడుపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పేరుకు నిబంధనలు అంటున్నారు కానీ చేసేవన్నీ అడ్డగోలుగానే ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదైనా ఫైల్ పెట్టేటప్పుడు ప్రతి సెక్షన్‌లో సెక్షన్ క్లర్క్, ఏఓలతోపాటు, డిప్యూటీ సీఈఓ, సీఈఓ ఆమోదం ఉండాల్సి ఉంటుంది. అదేవిధంగా పాలకవర్గం దృష్టికి కూడా ముందుగానే తీసుకెళ్లాలి. అయితే గత కొంతకాలంగా జడ్పీలో పాలకవర్గాన్ని తుంగలో తొక్కి....సెక్షన్ల నుంచి ఎలాంటి నోట్ ఫైల్ పెట్టకుండా, ఏకంగా డిప్యూటీ సీఈఓ, సీఈఓల నుంచే నడిపిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. గత నెల 16న ముగ్గురు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లను డెప్యుటేషన్ వేశారు. డీ హీరేహాళ్ మండలం ఎంపీడీఓ ఆఫీస్‌లోని ఏవో బాలరామారావును బెళుగుప్ప ఎంపీడీఓ ఆఫీస్‌కు, కళ్యాణదుర్గం ఎంపీడీఓ ఆఫీస్‌లోని ఏఓ శంకర్‌ను వజ్రకరూరు ఎంపీడీఓ ఆఫీస్‌కు, బెళుగుప్ప ఎంపీడీఓ ఆఫీస్ ఏఓ దామోదరయ్యను కళ్యాణదుర్గం డీఎల్‌డీఓ ఆఫీస్‌కు నియమించారు. ఈ ముగ్గురి డెప్యుటేషన్ ఫైల్ నడిచిన విధానం అంతా నిబంధనలకు విరుద్ధంగా ఉందనే విమర్శలు వస్తున్నాయి. జడ్పీలో ఆ ఉత్తర్వులు తయారు చేసే సిబ్బంది సంతకాలే లేకుండా కేవలం డిప్యూటీ సీఈఓ, సీఈఓ సంతకాల తోనే పని పూర్తి చేశారన్న విమర్శలు ఉన్నాయి. ఈనెల 9న కూడా మరో నలుగురిని తాత్కాలికంగా డెప్యుటేషన్ వేశారు. జూనియర్ అసిస్టెంట్లు జోషి ప్రణీత్, ఇర్మాన్, షేయిక్ రఫీ, ఆఫీస్ సబార్డినేట్ ఓంకార్ ప్లేస్‌లు మార్పు చేస్తూ 9న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ఫైల్ సైతం ఎక్కడా సంబంధిత సెక్షన్‌లో నడవలేదని, పై స్థాయిలోనే రెడీ అయ్యి..పై స్థాయి నుంచి ఉత్తర్వులు కాపీ బయటకొచ్చిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

అన్నీ కలెక్టరేట్ నుంచే...?



జడ్పీ పాలన అంతా కలెక్టరేట్ నుంచి నడుస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. కోట్ల రూపాయల బిల్లులు పేమెంట్ చేయాలంటే మూడు రోజుల పాటు జడ్పీ టు కలెక్టరేట్, కలెక్టరేట్ టు జడ్పీ ఫైళ్లు రాత్రిళ్లు చకచకా తిరుగుతాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జనవరి రెండో వారం, 3వ వారం మధ్యలో కోట్ల రూపాయల బిల్లులు చేశారు. మొత్తం 11 బిల్లులు చేశారు. సుమారు రూ. 2.75 కోట్లు చేసినట్లు సమాచారం. ఈ బిల్లులన్నీ రాత్రి 11.30 గంటలకు చేసినట్లు సమాచారం. కొందరు అకౌంట్స్ విభాగం ఉద్యోగులను బెదిరించి, సెల్‌ఫోన్లు లాక్కుని ఒత్తిడి చేసి బిల్లులు చేసినట్లు అధికారులపై విమర్శలు వినిపించాయి. అయితే ఈ ఒత్తిడి అంతా కలెక్టరేట్ కేంద్రంగానే నడిచిందని సమాచారం. తాజాగా జడ్పీకి కొత్త ఉన్నతాధికారి వచ్చారు. ఆ అధికారికి సైతం కలెక్టరేట్ నుంచి ఇలాగే చేయాలని, ఈ బిల్లులు చేయాలంటూ... కలెక్టరేట్ నుంచి ఆదేశాలు వస్తున్నట్లు జడ్పీలో హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా జడ్పీలో ఇటీవల పనిచేసి వెళ్లిన ఓ అధికారే అన్నీతానై చక్రం తిప్పుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సీఎంఓ దృష్టికి సమస్యలు ?

పాలకవర్గ సభ్యులు చేసిన తీర్మానాలు అమలుకాకపోవడంపై ఇటు జడ్పీటీసీలు, అటు పాలకవర్గంలోని ఇతర ప్రజాప్రతినిధుల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. గతంలో జడ్పీటీసీలు ఏదైనా పనిపై వస్తే.. అధికారులు అందుబాటులో ఉండేవారని, త్వరగానే పిలిచి మాట్లాడేవారని, ఇప్పుడు అంతా రివర్స్ అయ్యిందంటూ... గతంలో రెండు, మూడు సమావేశాల్లోనే వాపోయారు. సమస్యలు అధికారులకు విన్నవించేందుకు జడ్పీకి వస్తే.... ఉన్నతాధికారులు తమను గంటల తరబడి నిరీక్షింపజేస్తున్నారని మండిపడుతున్నారు. గత 9 నెలలుగా జడ్పీలో ఇదే నడుస్తోందంటున్నారు. అయితే ఇప్పుడు సమావేశాల్లో చేసిన తీర్మానాలు అమలు కాకపోవడం, తమకు ప్రొటోకాల్ ఇవ్వకపోవడం వంటి అంశాలను పీఆర్ శాఖ ఉన్నతాధికారులు, సీఎం కార్యాలయం దృష్టికి తీసుకెళ్లే యోచనలో పలువురు జడ్పీటీసీలు, పాలకవర్గం సభ్యులు ఉన్నట్టు తెలుస్తోంది.



ఇటీవల చేసిన తీర్మానాల కాపీలు



జడ్పీ కార్యాలయం

తీర్మానాలకు దిక్కేదీ?

జిల్లా పరిషత్‌లో పాలకమండలి చేసే అనేక తీర్మానాలకు దిక్కు లేకుం డా పోయింది. వాటిని అమలు చేయాల్సిన అధికారులు పక్కన పడేస్తున్నా రన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్టాండింగ్ కమిటీలు, జిల్లా సర్వసభ్య సమావేశాల్లో జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతి నిధులు, సభాధ్యక్షులు, జిల్లా కలెక్టర్లు, జేసీలు, ఇతర ఉన్నతాధికారుల ఎదుట చర్చించి చేసిన తీర్మానాలు పేపర్లకే పరిమితం అవుతున్నాయి. గత నెల 17న జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు తీర్మానాలు చేశారు. అయితే అవి నేటికీ అమలు కాలేదని జడ్పీ అధికారులే కోడై కూస్తున్నారు.

- జడ్పీ నిధులతో మంజూరు చేసే పనులకు సంబంధించి పరిపాల నా అనుమతులు ఇచ్చే విషయంలో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ తీర్మానాలు చేయడంతో పాటు, మండల పరిషత్‌లో నిధుల లభ్యత, ఎంపీడీఓ ధ్రువీకరణ, ఇంజనీర్ల చెక్ స్లిప్‌ల ధ్రువీకరణ వల్ల పనుల మం జూరు ఆలస్యం అవుతున్నాయని గతంలో జడ్పీటీసీలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈనెల 17న కూడా ఇదే విషయంపై సభ్యులు బలంగానే గళం విప్పారు. దీంతో గతంలో ఏ విధంగా జడ్పీ తీర్మానం మేరకు మంజూరు చేసే వారో అదేవిధానాన్ని అమలు చేయాలంటూ సభలో తీర్మానం చేశారు. ఈ తీర్మానం నేటికీ అమలుకాలేదు.
- 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఓ అండ్ ఎం పనుల సప్లిమెంటరీ అగ్రిమెంట్‌ను ప్రస్తుతం విధుల్లో లేని జడ్పీ సీఈఓ 2023 డిసెంబర్‌లో పాత తేదీలతో ఆమోదం తెలుపడాన్ని సభ ఖండించింది. ఆ అగ్రిమెంట్‌ను రద్దు చేసి...కొత్త సీఈఓతో నూతన సప్లిమెంటరీ అగ్రిమెంట్ వేయాలంటూ పాలకవర్గం సభలో తీర్మానం చేసింది. అయితే ఇది కూడా బుట్టదాఖలైంది. జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఈ జడ్పీ నిధులతో అమలు చేసే పనుల విషయంలో, గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత నీరు సరఫరా చేసే విషయంలో సరిగా పనిచేయడం లేదని, సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులకు ఏమాత్రం స్పందించడంలేదని, ఆయనను సరెండర్ చేస్తున్నట్లు తీర్మానం చేశారు. ఇది కూడా పూచిక పుల్లగా మారింది ఇవి మచ్చుకు కొన్నే.

ఇలాంటి అనేక తీర్మానాలు కేవలం పేపర్లపైనే ఆమోదం పొందాయి. ఇప్పటి వరకూ పదుల సంఖ్యలో స్టాండింగ్ కమిటీలు, జడ్పీ సర్వసభ్య సమావేశంలో చేసిన అనేక తీర్మానాలను గత 9 నెలలుగా ఉన్నతాధికారులుగా వ్యవహరిస్తున్న కొందరు అధికారులు అమలు చేయడం లేదు.

వైసీపీకి షాక్

1129 దళిత కుటుంబాలు టీడీపీలో చేరిక

మాజీ మంత్రి కాలవ ఆధ్వర్యంలో దళితగర్జన



దళిత గర్జనలో పాల్గొన్న దళితులు, మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ



రాయదుర్గం, ఫిబ్రవరి 16: నియోజకవర్గంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నా యి. తాజాగా 1129 దళిత కుటుంబాలు శుక్రవారం మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు సమక్షంలో టీడీపీలో చేరాయి. దళితగర్జన పేరుతో రాయదుర్గంలో శుక్రవారం టీడీపీ ఓ సభ నిర్వహించింది. తొలుత మొలకాల్మూరురోడ్డులో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి కాలవ శ్రీనివాసులుతో పాటు ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ మంజునాథ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంత రం దళితగర్జన కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున ర్యాలీగా షాదీమహల్ వరకు తరలివచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ఘోరంగా ఓడిస్తేనే అంబేడ్కర్ రాజ్యాంగ ధర్మాలను, విలువలను రక్షించుకోగలమన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఒకే రోజు పెద్ద సంఖ్యలో దళితులు చేరడం రాష్ట్ర రికార్డుగా భావిస్తున్నామన్నారు. టీడీపీ, జనసేన కూటమిలో పని చేయడానికి రాయదుర్గం నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో దళితులు టీడీపీలో చేరడం శుభపరిణామమన్నారు. బడుగు, బలహీన వర్గాల అండతో రాబోయే సాధారణ ఎన్నికల్లో రాయదుర్గం నియోజకవర్గంలో తాను 50 వేల మెజార్టీతో గెలుస్తాననే దృఢమైన నమ్మకం కలుగుతోందన్నారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి 165 స్థానాలకు తగ్గకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంఎస్ రాజు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారని వివరించారు. 27 దళిత సంక్షేమ పథకాలను అన్యాయంగా జగన్‌రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆంధ్రా రంజీ జట్టుకు దత్తారెడ్డి

పరుగుల వరద పారిస్తున్న క్రికెటర్



అనంతపురం క్లాక్‌టవర్, ఫిబ్రవరి 16: ఆంధ్రా రంజీ జట్టుకు జిల్లాకు చెందిన ఎంఏ దత్తారెడ్డి ఎంపికయ్యాడు. రైట్‌హ్యాండ్ బ్యాటర్ అయిన ఈయన ఇదివరకే అండర్-12, 14, 16 కేటగిరీల్లో ఆంధ్రా జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. తాజా గా ఆంధ్రా అండర్-19 జట్టులో ఈ సీజన్‌లో మొత్తం 465 పరుగులు చేశాడు. అత్యధిక స్కోరు 172 పరుగులు. నగరానికి చెందిన మచ్చా రామలింగారెడ్డి, లక్ష్మి దంపతుల ఏకైక కుమా రుడైన దత్తారెడ్డి ఆంధ్రా రంజీ జట్టులో స్థానం సాధించిన జిల్లాకు చెందిన 12వ ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈయన తదుపరి మ్యాచ్‌లకు జట్టులో చేరే అవకాశం ఉంది. ఆంధ్రా ప్రీమియర్ లీగ్‌లో కోస్టల్ రైడర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు.

వికెట్ కీపర్.. బ్యాట్స్‌మన్

దత్తారెడ్డికి చిన్నప్పటి నుంచి క్రికెట్ అంటే మక్కువ ఎక్కువ. ప్రస్తుతం ఈయన ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ-పీజీ కళాశాలలో ఫైనల్ ఇయర్ డిగ్రీ చదువుతున్నాడు. ఇప్పటి వరకు ఆంధ్రా జట్టు తరపున ఆయా కేటగిరీలలో సుమారు 50 మ్యాచ్‌లు ఆడిన దత్తారెడ్డి తన ప్రతిభతో ఆంధ్రా రంజీ జట్టు సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు.

అభినందనలు

ఆంధ్రా రంజీ జట్టులో స్థానం సాధించిన ఎంకే దత్తారెడ్డికి ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్, జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాష్‌రెడ్డి, మధు ఆచారి అభినందనలు తెలిపారు. వారితో పాటు ఆర్డీటీ అధికారులు, కోచ్‌లు, తోటి క్రీడాకారులు దత్తారెడ్డిని అభినందించారు. భారత జట్టులో స్థానం సాధించి జిల్లా పేరు ప్రతిష్ఠలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు.

ఊరు మారలేదు..!



రొళ్ల మండలం మల్లినమడుగులో పునాదులకే పరిమితమైన రైతుభరోసా కేంద్రం

● పునాదుల్లోనే పాలకులు చెబుతున్న అభివృద్ధి ● అసంపూర్తి నిర్మాణాలే ఆర్భాటానికి ఆనవాళ్లు ● ఏ గ్రామంలోనూ కానరాని సమగ్రాభివృద్ధి

వైసీపీ నాయకులు ఆర్భాటంగా చెబుతున్న గ్రామాల అభివృద్ధి కేవలం పునాదుల్లోనే కనిపిస్తోంది. ఏ ఊరు చూసినా మొండిగోడలే దర్శనమిస్తున్నాయి. వీధులు మురుగునీటితో నిండుకున్నాయి. పల్లె దారులు గుంతలు, రాళ్లతో దర్శనమిస్తున్నాయి. ప్రతి పల్లెలోను రైతు భరోసా కేంద్రాలు కట్టాం. సచివాలయాలు నిర్మించాం. విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశాం. అంగన్‌వాడీ భవనాలు, వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీలతో పల్లెకు అభివృద్ధిని పరిచయం చేశామని పాలకులు గొప్పలు పోతున్నారు కానీ క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. 'ఆంధ్రజ్యోతి' క్షేత్ర స్థాయి పరిశీలనలో వెలుగు చూసిన వాస్తవాలను ఒక సారి పరిశీలిస్తే.. ఊరు మారిందా..? లేదా అన్నది తేటతెల్లమవుతోంది.

అనంతపురం, (ఆంధ్రజ్యోతి)





కదిరికుంటపల్లిలో అర్ధంతరంగా ఆగిన రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ భవనం

అభివృద్ధికి ఆమడదూరంలో మల్లినమడుగు

మడకశిర నియోజకవర్గంలోని రొళ్ల మండలం మల్లినమడుగు అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. ప్రభుత్వం ఆర్భాటంగా చేపట్టిన అభివృద్ధి పనులు మొండిగోడలకే పరిమితమయ్యాయి. నేటికీ ఆ గ్రామంలో మట్టి రోడ్లే దర్శనమిస్తున్నాయి. గుక్కెడు తాగునీటికి నోచుకోని దయనీయ స్థితిలో ఆ గ్రామ ప్రజలున్నారు. మల్లినమడుగు గ్రామంలో దాదాపు 800 కుటుంబా లున్నాయి. ఇప్పటి వరకూ ఆ గ్రామంలో ఒక రోడ్డు కూడా వేయలేదు. ఇళ్లులేని వారికి పట్టాలిచ్చారేగానీ ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదు. ఇందుకు రామాంజమ్మ దయనీయ స్థితే నిదర్శనం. ఆమెకు ఇంటిపట్టా ఇచ్చారు కానీ ఇల్లు మంజూరు చేయలేదు. దీంతో ఆమె నేటికీ పూరిగుడిసెలోనే తన కుటుంబంతో జీవనం సాగిస్తోంది. సచివాలయం, బల్కుకూలింగ్ సెంటర్, రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్‌క్లినిక్ తదితర భవనాల నిర్మాణాలను ప్రారంభించినప్పటికీ... ఇప్పటికీ పూర్తి కాలేదు. మొండిగోడల దశలోనే ఉన్నాయి. కొన్ని భవనాలు పునాదులకే పరిమితమయ్యాయి. నిధులలేమితో రెండేళ్లుగా ఆ భవన నిర్మాణాలు ఆగిపోయాయి. తెలుగుదేశం పాలనలో రూ.లక్షల ఖర్చులతో చేపట్టిన ఓహెచ్ఆర్ నిర్మాణం, శుద్ధజల నీటి పథకం పూర్తి చేయకపోవడంతో తాగునీటి కోసం గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



నరసాపురంలో ప్రధాన రహదారిలో మురుగు నిలిచిన దృశ్యం

ముచ్చుకోటలో వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీ ఏదీ..?

తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దపప్పూరు మం డలం ముచ్చుకోట గ్రామంలో వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీ కనిపించడం లేదు. ఆ గ్రామ జనాభా 2730 మంది. ఈ ఐదేళ్లల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ఏ ఒక్కటీ పూర్తి కాలేదు. అండర్‌డ్రైనేజీ కింద రూ.30లక్షలతో చేపట్టిన పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. వీధులు డ్రైనే జీ నీటితో మురుగు కాలువలను తలపిస్తున్నా యి. జల్‌జీవన్ కింద పైపులైన్ల కోసం రోడ్లను అడ్డదిడ్డంగా తవ్వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నేటికీ సిమెంట్ రోడ్ల కోసం వీధులు ఎదురుచూస్తున్నాయి. గ్రామంలో రూ.30లక్షలతో సచివాలయం, రూ.22లక్షలతో ఆర్బీకే, రూ.17లక్షలతో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలు పూర్తి చేసినా ప్రారంభానికి నోచుకోక నిరుపయోగంగా మారాయి. అంగన్‌వాడీ భవనాలు నిర్మించారు కానీ నేటికీ అంగన్‌వాడీ కేంద్రాలను అద్దె భవనాల్లోనే నిర్వహిస్తున్నారు.

ఆదర్శ గ్రామం నేడు మురికి కూపం

గుంతకల్లు మండలం ఎన్ నరసాపురం ఒకప్పుడు ఆదర్శ గ్రామం. ప్రస్తుతం వైసీపీ పాలనలో మురికి కూపంగా మారింది. గ్రామంలో వైసీపీ పాలనలో ఒక్క రోడ్డంటే ఒక్క రోడ్డు వేయలేదు. ప్రతి వీధి మురుగునీటితో దుర్గంధం వెదజల్లుతోంది. టీడీపీ మద్దతుదారుడిని సర్పంచ్‌గా అక్కడి ప్రజలు గెలిపించడంతోనే పాలకపార్టీ నేతలు ఆ గ్రామాన్ని అభివృద్ధిలో చిన్నచూపు చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నా యి.



నరసాపురంలో అపరిశుభ్రత



కదిరికుంటపల్లిలో కూలడానికి సిద్ధంగా ఉన్న ప్రాథమిక పాఠశాల

కదిరికుంట పల్లిలో కనిపించని ప్రగతి

కదిరి మండలంలోని కదిరికుంటపల్లిలో ప్రగతి కనిపించడం లేదు. గ్రామ సచివాలయం నిర్మాణంతోనే సరిపెట్టారు. సిమెంట్ రోడ్డు మాత్రమే వేశారు. రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌ల నిర్మాణాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ప్రభుత్వ పాఠశాలల ఆలనా పాలన పట్టించుకోకపోవడంతో భవనాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. నాడు-నేడు పథకం అమలు తీరుకు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అద్దం పడుతోంది.

మల్యాపురంలో ఆర్బీకేకి మోక్షం లేదు

ధర్మవరం మండలంలోని మల్యాపురం గ్రామంలో దాదాపు రూ.10లక్షల వ్యయంతో మూడేళ్ల క్రితం రైతు భరోసా కేంద్రం నిర్మాణం చేపట్టారు. పిల్లర్లు వేసి వదిలేశారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ చేతులెత్తేయడంతో ఆర్బీకే నిర్మాణం ఆగిపోయింది. అదొక్కటే కాదు... ఆ గ్రామంలో ఏ అభివృద్ధి కార్యక్రమం ముందుకు సాగడం లేదు.



చిన్నజలాలపురంలో గుంతల రోడ్డే..!

శింగనమల మండలం చిన్నజలాలపురం సమస్యలకు కేంద్రంగా మారింది. వైసీపీ పాలనలో ఆ గ్రామంలో ఒక్కటంటే ఒక్కటి కూడా రోడ్డు వేయలేదు. అపరిశుభ్రతకు ఆగ్రామం నిలయంగా ఉంది. గ్రామంలోని దారులన్నీ గుంతలమయే. ఏ కాలనీలో చూసినా డ్రైనేజీ అస్తవ్యస్తమే. నాడు-నేడుతో పాఠశాలలను పునరుద్ధరిస్తామని గొప్పలు పోవడం తప్పా ఇప్పటి వరకు అమలు చేయలేదు. అంగన్‌వాడీ భవనాన్ని నిర్మిస్తామని చెప్పినప్పటికీ కార్యరూపం దాల్చలేదు.



చిన్న జలాలపురం గ్రామంలో రోడ్ల దుస్థితి ఇదీ..

నేటి నుంచి కొండమీదరాయుడి బ్రహ్మోత్సవాలు




స్వామివారి ఉత్సవమూర్తులు

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి16: దేవదేవుడు కొండమీదరాయుడు స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నా యి. స్థానిక కొండమీదరాయడు స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. సాయంత్రం ఆలయంలో స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పల్లకీలో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను స్వామి పుట్టు శిల అయిన దేవరకొండపైకి తీసుకెళ్తారు. ఆదివారం ఉదయం ప్రత్యేక పూజల అనంతరం 11 రోజుల పాటు స్వామివారు ఒక్కో రోజు ఒక్కో వాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు.

డీజిల్ ట్యాంకర్ పట్టివేత

పుట్లూరు/తాడిపత్రి, ఫిబ్రవరి 16: మండల పరిధిలోని ఎ.కొండాపురం గ్రామ శివారులో కర్ణాటక నుంచి అక్రమంగా డీజిల్ రవాణా చేస్తున్న ట్యాంకర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానికంగా పెట్రోల్‌బంక్ నిర్వహిస్తున్న మహేశ్వర్‌రెడ్డి ఈ డీజిల్‌ను మడ్డిపల్లికి తరలిస్తుండగా శుక్రవారం పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. ట్యాంకర్‌లో సుమారు నాలుగు వేల లీటర్ల డీజిల్ ఉన్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు వైరల్ అయ్యాయి. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి డీజిల్ మాఫియాను నడుపుతున్నారని, పెట్రోల్ బంక్ నిర్వహిస్తున్న మహేశ్వర్ రెడ్డి ఆయన అనుచరుడని పోస్టులు పెట్టారు. తాడిపత్రి మున్సిపాలిటీలో చెత్త తరలించే వాహనాలకు, స్టీల్‌ప్లాంట్ వాహనాలకు కర్ణాటక డీజిల్‌ను తెచ్చారని ఆరోపించారు. జిల్లా ధరలతో పోలిస్తే కర్ణాటకలో లీటర్ డీజిల్‌పై రూ.12 మిగులుతుందని, అందుకే రెండేళ్ల నుంచి ఎమ్మెల్యే పెద్దారెడ్డి డీజిల్ దందా నడుపుతున్నారని పోస్టులు పెట్టారు.



పట్టుబడ్డ ట్యాంకర్

కర్ణాటక మద్యంతో పట్టుబడ్డ కానిస్టేబుల్?

హిందూపురం, ఫిబ్రవరి 16: చిలమత్తూరు మండలం కొడికొండ చెక్‌పోస్టులో వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులకు కర్ణాటక మద్యం తరలిస్తున్న ఒక కానిస్టేబుల్‌తోపాటు మరో ఇద్దరు వ్యక్తులు శుక్రవారం పట్టుపడ్డారు. ఈ ముగ్గురు గోవా ట్రిప్‌కి వెళ్లి తిరిగి వస్తూ కొడికొండ చెక్‌పోస్టుకి చేరుకున్నారు. అక్కడ సెబ్ అధికారులు కారును తనిఖీ చేయగా.. అందులో కర్ణాటక మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. వెంటనే మద్యంతోపాటు కారు, ఆ ముగ్గురు వ్యక్తులను స్టేషన్‌కు తరలించి, విచారణ చేపట్టారు. పట్టుబడిన ముగ్గురిలో ఒకరు కడప జిల్లా సిద్దవటం పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ అనీ, మరో ఇద్దరు లక్ష్మీనారాయణ, నాగేంద్ర గుత్తికి చెందిన వారని తెలిసింది. వీరిలో ఒకరు రైల్వే ఉద్యోగి అని సమాచారం. స్టేషన్‌లో విచారిస్తున్న సమయంలో పట్టుబడిన కానిస్టేబుల్ తప్పించుకుని పారిపోయినట్లు సమాచారం. దీనిపై చిలమత్తూరు ఎస్‌ఐ గంగాధర్‌ను వివరణ కోరగా... గుత్తి ప్రాంతానికి చెందిన ఇద్దరు గోవాకి వెళ్లి విమానం ద్వారా బెంగళూరు ఎయిర్ పోర్టుకి వచ్చారని, అక్కడి నుంచి మద్యం బాటిళ్లు తీసుకొచ్చారని తెలిపారు. ఎయిర్‌పోర్టు నుంచి కారులో గుత్తికి వెళుతుండగా దేవనహళ్లి సమీపంలో సిద్దవటానికి చెందిన కానిస్టేబుల్ లిఫ్ట్ అడిగి ఎక్కి వచ్చారని తెలిపారు. విడివిడిగా ముగ్గురినీ విచారించామని, విమాన టికెట్లు కూడా పరిశీలించామని తెలిపారు. కానిస్టేబుల్ ప్రమేయం లేదని నిర్ధారించుకున్నాక పంపించామని ఎస్‌ఐ తెలిపారు.

రేపు వాహనాల దారి మళ్లింపు

రాప్తాడు, ఫిబ్రవరి 16: సీఎం జగన్ ఈనెల 18న రాప్తాడులో నిర్వహించే సిద్ధం సభకు హాజరవుతున్న కారణంగా 44వ జాతీయరహదారి మీదుగా వెళ్లే వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. బెంగళూరు నుంచి అనంతపురం మీదుగా హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు (అత్యవసర వాహనాలు మినహా) కనగానపల్లి మండలం మామిళ్లపల్లి వద్ద డైవర్షన్ చేసుకుని కనగానపల్లి, నూతిమడుగు, కళ్యాణదుర్గం మీదుగా అనంతపురం వచ్చి 44వ జాతీయ రహదారి గుండా వెళ్లాలన్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్లే వాహనాలు అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డి వద్ద దారి మళ్లించారు. సోములదొడ్డి, తడకలేరు, గుత్తిరోడ్డు, ఎన్టీఆర్ మార్గ్‌రోడ్డు, బుక్కరాయసముద్రం, నార్పల, బత్తలపల్లి, ధర్మవరం మీదుగా మామిళ్లపల్లికి చేరుకుని 44వ జాతయ రహదారి గుండా వెళ్లాలన్నారు. చెన్నై, కదిరి వైపు నుంచి పంగల్‌రోడ్డు మీదుగా రాప్తాడులో జాతీయ రహదారిపై హైదరాబాద్ వెళ్లాల్సిన వాహనాలు బత్తలపల్లి వద్ద దారి మళ్లించామన్నారు. బత్తపల్లి నుంచి నార్పల, బుక్కరాయసముద్రం, ఎన్టీఆర్ మార్గ్, గుత్తిరోడ్డు, తడకలేరు, సోములదొడ్డి వద్ద జాతీయరహదారి గుండా వెళ్లాలన్నారు. హైదరాబాద్ నుంచి అనంతపురం మీదుగా కదిరి, చెన్నై వైపు వెళ్లాల్సిన వాహనాలు కూడా సోములదొడ్డి, బుక్కరాయసముద్రం, నార్పల, బత్తలపల్లి మీదుగా వెళ్లాలన్నారు. వాహనాల మళ్లింపు ప్రదేశంలో ట్రాఫిక్ డైవర్షన్ వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు. నగర ప్రజలు కూడా సీఎం పర్యటన సందర్భంగా ఆదివారం పంగల్‌రోడ్డు, కలెక్టరేట్, మునసలమ్మకట్ట, ఎన్టీఆర్ మార్గ్ రోడ్డులో వాహనాల రాకపోకలతో రద్దీ ఉండే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ రహదారుల గుండా గమ్యం చేరుకోవాలన్నారు. సీఎం సభకు వచ్చే వాహనాల పార్కింగ్‌కు 16 ప్రదేశాలను ఏర్పాటు చేశామన్నారు.

శ్రీసత్యసాయి జిల్లాలో టీడీపీదే విజయం

● అన్నిస్థానాల్లో విజయఢంకా ● 22న జిల్లాస్థాయిలో భారీ బహిరంగ సభ ● టీడీపీ నేతలు

రామగిరి, ఫిబ్రవరి 16: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో శ్రీసత్యసాయి జిల్లాలో టీడీపీ విజయఢంకా మోగించ నుందని ఆ పార్టీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు బీకేపార్థసారథి, మాజీ మంత్రులు పరిటాలసునీత, పల్లెరఘునాథరెడ్డిలు పేర్కొన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో శుక్రవారం జిల్లాలో ఆరు అసెంబ్లీ వర్గాలటీడీపీ ఇన్‌చార్జ్‌లు, ముఖ్యనాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గాల్లో చేపట్టబోయే అంశాల గు రించి చర్చించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చే వారికి సముచిత స్థానం కల్పించడం వంటి వాటిపై చర్చించారు. ముఖ్యంగా గత ఐదేళ్లగా ఎన్నో ఇబ్బందులు పడ్డనాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈనెల 19న నియోజకవర్గస్థాయి సమన్వయ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈనెల 22న జిల్లా స్థాయి బహిరంగసభను నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ..రానున్న ఎన్నికలలో జిల్లాలో వైసీపీ కనుమరుగు కావడం ఖాయమన్నారు. చాలా నియోజకవర్గాల్లో కనీసం ఆ పార్టీకి డిపాజిట్ కూడా వచ్చే అవకాశం కూడా లేదన్నారు. వైసీపీ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, టీడీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. వైసీపీలో విసిగిపోయిన ఆ పార్టీ నాయకులు టీడీపీలోకి పెద్ద ఎత్తున చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేనాటికి టీడీపీలోకి భారీగా చేరికలు ఉంటాయని, సమష్టిగా పనిచేసి అన్ని అసెంబ్లీ స్థానాల్లో పార్టీజెండా ఎగురవేస్తామన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండముల తిప్పేస్వామి, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు.



సమావేశంలో పరిటాల సునీత, బీకే, పల్లె, కందికుంట, తిప్పేస్వామి, పరిటాల శ్రీరామ్

దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి16: గుత్తి మండలం గొల్లలదొడ్డి గిరిజన గురుకుల పాఠశాలలో 5,6,7,9 తరగతుల ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని గిరిజన సంక్షేమశాఖ ఉమ్మడి జిల్లా అధికారి రామాంజనేయులు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో 80, 6వ తరగతిలో 47, 7వ తరగతి 20, 9వ తరగతిలో 11 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. 5వ తరగతి మినహా... మిగిలిన తరగతులకు ఎస్టీ విద్యార్థులను మాత్రమే ఎంపిక చేస్తామన్నారు. 5వ తరగతిలో ఎస్టీ 75, ఎస్సీ 12 శాతం, బీసీ 5 శాతం, ఓసీ 2 శాతం, ఏఈఓ 3 శాతం చొప్పున ఖాళీలన భర్తీ చేస్తామన్నారు. విద్యార్థులు www.aptwgurukulam.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 10వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏప్రిల్ 21వ తేదీన ఉమ్మడి జిల్లాకు సంబంధించి విద్యార్థులకు గొల్లలదొడ్డి పాఠశాలలో రాత పరీక్ష నిర్వహించి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తామన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు గొల్లలదొడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ 9542655088, 95506 55840, 8341603090 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం, సిటీ, ఫిబ్రవరి 16: రోడ్లు భవనాల శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న వాచ్‌మెన్-8, ఆఫీస్ సబార్డినేట్- 8, శానిటరీ వర్కర్స్-8 ఉద్యోగాలను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు ఆ శాఖ ఎస్ఈ ఓబుల్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 22 నుంచి 28వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు జిల్లా కేంద్రంలోని ఆశాఖ ప్రధాన కార్యాలయంలో తమ దరఖాస్తులను అందజేయాలని వారు సూచించారు.

షర్మిలతోనే వైఎస్సార్ ఆశయ సాధన

● కిరణ్ కుమార్‌రెడ్డితోనే కాంగ్రెస్‌కు ఈ దుస్థితి ● పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యం ఠాకూర్



సమావేశంలో ప్రసంగిస్తున్న మాణిక్యం ఠాకూర్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 16: షర్మిలతోనే వైఎస్సార్ ఆశయ సాధన సాధ్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యం ఠాకూర్ అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి తప్పిదాలతోనే కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. అనంతపురంలో పార్టీ రాయలసీమ జిల్లాల విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశానికి ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్ వారసురాలు షర్మిల రెడ్డి కాంగ్రెస్‌లోకి వచ్చారని, వైఎస్సార్ ఆశయ సాధన దిశగా అడుగులు ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ ఎన్నికల్లో కేంద్రంలో అధికారం సాధించడమే లక్ష్యంగా పోరాటం చేస్తున్నామని అన్నారు. పోలింగ్ కేంద్రం స్థాయి నుంచి పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర విభజనకు వైఎస్సార్ వ్యతిరేకమని, ఆ తరువాత ముఖ్యమంత్రి అయిన కిరణ్‌కుమార్ రెడ్డి రాష్ట్ర విభజన జరుగుతుందని తెలిసినా స్వార్థ ప్రయోజనాలకోసం ఏమీ చేయలేకపోయారని విమర్శించారు. విభజన అనివార్యం అయినప్పుడు చట్టబద్ధంగా హక్కులను కూడా ఆయన సాధించలేకపోయారని అన్నారు. పదేళ్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు పార్టీ అధిష్ఠానం దృష్టిలో ఉన్నాయని, అందరికీ అండగా ఉంటామని అన్నారు. ఏపీలో కేవలం పదేళ్లుగా కాంగ్రెస్ అధికారంలో లేదని, త్వరలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెలకొల్పే అవకాశాలు ఉన్నాయని అన్నారు. పీసీసీ అధ్యక్షులిగా షర్మిల రాష్ట్ర హక్కులకోసం పోరాటం చేస్తున్నారని అన్నారు. సోనియా, రాహుల్‌గాంధీ మద్దతు ఆమెకు సంపూర్ణంగా ఉందని అన్నారు. రాహుల్ ప్రధాని అయిన వెంటనే ఏపీకి ప్రత్యేక హోదాపై మొదటి సంతకం చేస్తారని అన్నారు. జగన్ డబ్బు పిచ్చి కారణంగా రాష్ట్రం ఇబ్బందులను ఎదుర్కొంటోందని అన్నారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి, పీసీసీ మాజీ అధ్యక్షులు సాకే శైలజానాథ్, రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

అనంత నుంచే ప్రచారం: రఘువీరా


కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం అనంతపురం జిల్లా నుంచే మొదలౌతుందని రఘువీరారెడ్డి అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈనెల 26న జిల్లా పర్యటనకు వస్తున్నారని తెలిపారు. పదేళ్లుగా రాష్ట్రం భ్రష్టు పట్టిందని, గాడిలో పెట్టాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని అన్నారు. పల్లంరాజు, తులసిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల మేనిఫెస్టో సిద్ధమౌతోందని అన్నారు.

● వచ్చే ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేయడానికే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని తులసిరెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికలలో మెజార్టీ స్థానాలను దక్కించుకుని, కేంద్రంలో అధికారం చేపట్టడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.

● రాష్ట్ర విభజన అనంతరం వచ్చిన ప్రాంతీయ పార్టీల ద్వారా రాష్ట్రం భ్రష్టు పట్టిందని పీసీసీ మాజీ అధ్యక్షుడు శైలజానాథ్ అన్నారు. ప్రధానంగా రాయలసీమకు దిక్కే లేకుండా పోయిందని అన్నారు. రాయలసీమ గురించి పట్టించుకునే నాయకుడే కరువయ్యారని అన్నారు. రాయలసీమ హక్కుల సాధనకు పోరాటం చేస్తామని ఆయన అన్నారు.


రఘువీరా ఓ పొలిటికల్ బ్రోకర్

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



అనంతపురం, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి ఓ పొలిటికల్ బ్రోకర్ అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సిద్ధం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు శుక్రవారం ఆయన అనంతపురం వచ్చారు. 'పగటిపూట ఖూనీలు చేసేవాళ్లు కూడా మా పార్టీ గురించి మాట్లాడితే ఎలా..?' అని రఘువీరా చేసిన వ్యాఖ్యలపై పెద్దిరెడ్డి స్పందించారు. రాజశేఖర్‌రెడ్డి బతికున్న రోజుల్లో రఘువీరారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి ఆయన అడుగులకు మడుగులొత్తారని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి చనిపోయిన తరువాత వైఎస్ కుటుంబానికి వ్యతిరేకంగా పనిచేసినవాళ్లలో ప్రధాన ముద్దాయి రఘువీరారెడ్డే అని అన్నారు. అలాంటి వ్యక్తికి తన గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. 'నేను తప్పులు చేసి ఉంటే నిరూపించమనండి... రాజకీయాల నుంచి తప్పుకుంటా' అని రఘువీరాకు సవాలు విసిరారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిందే రఘువీరారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి అని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి పేరు చెప్పుకొని వేల కోట్లు దోచుకున్న వ్యక్తుల్లో రఘువీరారెడ్డి ఒకరని అన్నారు. 'పుట్టపర్తి సత్యసాయిబాబా చనిపోతే.. రేపు.. ఎల్లుండి అంటూ పార్థివదేహాన్ని తీసుకురాకుండా రోజులు తరబడి గడిపారు. బాబా డబ్బంతా లారీల్లో తరలించింది రఘువీరారెడ్డి కాదా?' అని ప్రశ్నించారు. ఈ విషయం తనకంటే జిల్లావాసులకే ఎక్కువగా తెలుసని అన్నారు. రఘువీరారెడ్డి ఒక పొలిటికల్ బ్రోకర్ అని, అతని గురించి తాను మాట్లాడటం ఎందుకని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ పాడేపాటే రఘువీరా పాడుతున్నారని, నోటికొచ్చింది మాట్లాడుతారని, అతనికి పిచ్చి అని అన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి



బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి16: మండల పరిధిలోని చెదళ్ల గ్రామంలో వేమయ్యగారి లక్ష్మమ్మ(110) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. పాత చెదళ్ల గ్రామానికి చెందిన వేమయ్య గారి చెన్నారెడ్డి భార్య వేమయ్యగారి చెన్నమ్మ 1914లో జన్మించింది. చెన్నమ్మ స్వస్థలం గార్లదిన్నె మండలం యర్రగుంట్ల అయితే 1930లో చెన్నారెడ్డిని వివాహం చేసుకున్నట్లు కుమారుడు అశ్వర్థ రెడ్డి తెలిపారు. మృతి చెందిన వృద్ధురాలికు సంతానం పెద్దకు మార్తె చెన్నమ్మ 85 మృతి చెందగా, రెండో సంతానం కుమారుడు పెద్దకొడుకు అశ్వర్థ రెడ్డి 80 , వెంకటరెడ్డి 65, జయరామిరెడ్డి 60, చెన్నారెడ్డి50ఉన్నారు. వీరంతా చెదళ్ల గ్రామంలో నివాసంటున్నారు. దేశం లో మొదటి ఎన్నికలు జరిగిన నాటి నుంచి తన ఓటు హక్కును వినియోగించుకుంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిత్యం ఆరోగ్యంగా ఉంటూ తన పని తానే చేసుకునేదన్నారు. గురువారం రాత్రి సల్పంగా అ స్వస్థతకు గురై అర్ధరాత్రి కన్ను మూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

చంద్రబాబుతోనే నగరాభివృద్ధి : వైకుంఠం

మరువకొమ్మ కాలువ పనుల అవినీతిపై ప్రజలకు అవగాహన


మరువకొమ్మ కాలువ పనుల్లో అక్రమాలపై వివరిస్తున్న ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 16: నారా చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకొని అనంత నగరాన్ని అభివృద్ధి చేసుకుందామని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని 13వ డివిజన్‌లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం ప్రారం భించారు. స్థానికులు పలు సమస్యలను ప్రభాకర్ చౌదరి దృష్టికి తీసుకువచ్చారు. టీడీపీ హయంలో రూ. 18 కోట్లతో 3.4 కిలోమీటర్లు మరువకొమ్మ మురికి కాలువ ఇరుపైపులా గోడ నిర్మాణం, త్రివేణి థియేటర్ నుంచి సూర్య నగర్ రోడ్డు బ్రిడ్జి వరకు కాలువపై కాంక్రీట్ నిర్మాణాలు చేపట్టే విధంగా టెండర్లు పిలిచి సుదాకర్ ఇన్ఫ్రా సంస్థకు పనులు కేటాయించామన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రాక్టర్‌ను బెదిరించి టెండర్లు రద్దుచేసి, ఇష్టారాజ్యాంగా డిజైన్ మార్చేసి మరో కాంట్రాక్టర్‌తో పనులు ప్రారంభించి, అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేవలం మూడు చోట్లు కల్వర్టులు, అశోక్ నగర్ బ్రిడ్జి నిర్మాణం చేయడం దారుణమన్నారు. కమీ షన్లకు కక్కుర్తి పడి మరువకొమ్మ కాలువ నిర్మాణం ప్రధాన లక్ష్యానికి తూట్లు పొడిచారని, ఈ అంశాన్ని ప్రజలకు వివరించేందుకు ప్రజ క్షేత్రంలోకి వచ్చామని అన్నారు. వచ్చే రెండు నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, నగరంలో ప్రజల సమస్యలన్నీ పరిష్కా రిస్తామని హామీ ఇచ్చారు. చిన్న పాటి సమస్యతో మోట ర్లు రిపేరుకొస్తే వాటిని రిపేరు చేసుకోలేని దుస్థితిలో వైసీపీ పాలకులు ఉన్నారని మండిపడ్డారు. గత 20 రోజులుగా ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటి మేయర్ సాకే గంపన్న, తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళి, సైఫుద్దీన్, సాలార్ బాషా, రాజీవ్‌రెడ్డి, డిస్కోబాబు, డిష్ నాగరాజు, సరిపూటి పరమణ, నటేష్ చౌదరి, నారాయణ స్వామి, మారుతి కుమార్‌గౌడ్, బండినాగ, సుదాకర్‌నాయుడు, మార్కెట్ మహేష్, మక్కి యార్, తెలుగు మహిళలు స్వప్న, విజయశ్రీరెడ్డి, సంగా తేజస్విని, కృష్ణవేణి, సరళ, జానకి, సుజాత, వసుంధర, హసీనా, షరీనా, మణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌ఐటీ విద్యార్థి ఆత్మహత్య

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 16: స్థానిక సాయినగర్ ఆరో క్రాస్‌లో నివాసముంటున్న ఎస్‌ఆర్‌ఐటీ విద్యార్థి కరణం గంగాధర్ రావు (18) శుక్రవారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బుక్కరాయస ముద్రం మండలంలోని ఎస్‌ఆర్‌ఐటీ పరిధిలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం ఫస్టియర్ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడు దలయ్యాయి. వాటిలో గంగాధర్ ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో రాత్రి ఎనిమిది గంటల సమయంలో తన తన గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. టూటౌన్ పోలీ సులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

చెన్నేకొత్తపల్లి : మండలంలోని మేడాపురం గ్రామానికి చెందిన నరసింహులు శుక్రవారం ఆత్మహత్యకు యత్నించాడు. అతను తన వ్యవసాయ పొలంలో వెళ్లిపు రుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. కుటుంబ సభ్యులు గమ నించి అతన్ని ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియాల్సి ఉందని, ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదూ అందలేదని పోలీసులు తెలిపారు.

మద్యం స్వాధీనం.. ముగ్గురి అరెస్ట్

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 16: నగరంలోని ఎన్టీఆర్ కాలనీలో అక్రమంగా కర్ణాటక మద్యాన్ని నిల్వ ఉంచిన ముగ్గురిని సెబ్ అధికారులు శుక్రవారం అరెస్ట్ చేశారు. అందులో ఒకరిని రిమాండ్‌కు పంపారు. వారి ఇళ్లలోని 23 బాక్సుల కర్ణాటక మద్యం, 76 బాక్సుల టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో సెబ్ ఇన్‌స్పెక్టర్ యల్లయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ సరస్వతి, డీటీఎఫ్, ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు జగన్‌కు చెంపపెట్టు

పరిటాల సునీత



రామగిరి, ఫిబ్రవరి 16: రాజధాని ఫైల్స్ సినిమాపై హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ తీర్పు ఇవ్వడంపై సీఎం జగన్‌కు చెంప పెట్టులాంటిదని మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. శుక్రవారం ఆమె వెంక టాపురంలో మాట్లాడుతూ.. రాజధాని ఫైల్స్ సిని మాపై ప్రభుత్వ కుట్రలు కోర్టు తీర్పుతో బద్దలయ్యా యన్నారు. అమరావతి విషయంలో ఏం జరిగింది... జగన్‌రెడ్డి గతంలో ఏమన్నారు.. ఇప్పు డేమంటున్నారు.. రైతులను ఏ విధంగా ఇబ్బంది లుపెట్టారో... ఈ సినిమాలో స్పష్టంగా చూపించా రన్నారు. జగన్‌రెడ్డి కుట్రలన్నీ ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టు చూపించారన్నారు. నిన్నటివరకు మూడు రాజధానులని ఇప్పుడు హైదరాబాద్ రాజధాని అం టూ కొత్తనాటకానికి తెరలేపారన్నారు. ఈ సినిమా ప్రజల్లోకి వెళ్లితే ప్రభుత్వానికి నష్టం జరుగుతుందని, అందుకే సొంత పార్టీనేతలతో కేసులు వేయించి అడుగడుగునా సినిమాను అడ్డుకునేందుకు కుట్రలు పన్నారని అన్నారు. అయితే హైకోర్టు తీర్పు వారికి చెంపపెట్టులా తగిలిందన్నారు. ప్రతిపక్షాలను విలన్‌గా సినిమాలను తీయిస్తున్న జగన్ ఆయన తప్పుడు ప్రచారాలతో జగన్ సినిమాలను తీయచ్చు కానీ 5 కోట్ల ఆంధ్రులను వంచించిన సీఎం దమనకాండపై సినిమాలు తీయకూడదా అని నిలదీశారు.

వైసీపీ కుట్రలు బద్దలు : ఆలం



నార్పల : రాజధాని ఫైల్స్ సినిమా విషయంలో వైసీపీ ప్రభుత్వ కుట్రలు కోర్టు తీర్పుతో బద్దల య్యాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరసా నాయుడు పేర్కొన్నారు. నార్పలలో ఆయన మాట్లాడుతూ.. రాజధాని విషయం లో జగన్ చేసిన విషప్రచారం, అమరావతి విధ్వంసంపై ఈ సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారు. ఒక పాలకుడి కుట్రలతో ప్రజా రాజధాని ఎలా విధ్వంసం అయ్యిందో చూపిం చారన్నారు. రూ. వేల కోట్ల ప్రభుత్వ సంపదను ఒక సైకో ఎలా నాశనం చేశాడు... రైతులు.. మహిళల పట్ల ఎంత దారుణంగా వ్యవహరించాడు.. అనే నిజాలు అన్నీ ఈ సినిమా ద్వారా ప్రజల్లోకి వెళతాయని, అందుకే జగన్‌కు వణుకు మొదలైందని అన్నారు. జగన్ ఈ సినిమాపై తప్పుడు ఆరోపణతో సొంత పార్టీ నేతల ద్వారా కేసులు వేయించాడని, కోర్టు తీర్పుతో జగన్ కథ ముగిసినట్లైందని అన్నారు.

వైభవంగా రాయల జయంతి

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 16: రాయలసీమ బలిజ మహాసంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల 553వ జయంతి వేడుకలను నగరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీకృష్ణదేవ రాయల విగ్రహంతో ఆ సంఘం యూత్ అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. టవర్‌క్లాక్ మీదుగా నడిమివంకలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లారు. విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. రాయలసీమ బలిజ మహాసంఘం అధ్యక్షుడు శంకరయ్య మాట్లాడుతూ.... రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బలిజలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. అనంతరం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్యశిబిరంలో వందలాది మంది నగర ప్రజలు పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్, జనసేన కార్యక్రమాల నిర్వహణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి భవానీ రవికుమార్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గాజుల ఆదెన్న, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయల్ మురళీ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, రాయలసీమ బలిజ మహాసంఘం నాయకులు పాములాయి వెంకటేష్, కోనేటి సాయిప్రసాద్, బళ్లారి వెంకటరాముడు, పావురాల శేఖర్, దేగల కృష్ణమూర్తి, మాసూల చంద్రమోహన్, దేగల శ్రీనివాసులు పాల్గొన్నారు.

అనంతపురం సెంట్రల్: ఎస్కేయూలో శ్రీకృష్ణదేవరాయల జయంతోత్స వాలను ఘనంగా నిర్వహించారు. భువన విజయ ఆడిటోరియంలో నిర్వ హించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎస్కేయూ మాజీ వీసీ, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, వీసీ హుస్సేన్‌రెడ్డి, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ఎంవీ లక్ష్మయ్య, ప్రధాన వక్తగా కొలకలూరి ఇనాక్ హాజరయ్యారు. ముం దుగా వర్సిటీ ప్రాంగణంలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి నివాళులర్పిం చారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపా ల్స్ రామచంద్ర, సోమశేఖర్, సైన్స్ అండ్ ఆర్ట్స్ విభాగాల అధిప తులు, ప్రొఫెసర్లు, సిబ్బంది, కన్వీనర్ రామిరెడ్డి పాల్గొన్నారు.


అనంతపురం ఊరేగింపులో పాల్గొన్న నాయకులు

శింగనమల : స్థానిక రామస్వామి దేవాలయంలో రాయల చిత్ర పటానికి బలిజలు పూలమాలలు వేసి నివాలర్పిం చారు. కార్యక్ర మంలో నాగార్జున, రంగయ్య, నాగేంద్ర, రమణ, ప్రకాష్, జాడేజా, రాంమోహన్, మురళీ, గంగాధర్, శంకర్‌నారాయణ పాల్గొన్నారు.

రామగిరి : మండలంలోని కుంటిమద్ది గ్రామంలో శ్రీకృష్ణదే వరాయల జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయల చిత్రపటాన్ని గ్రామంలో బలిజ కులస్థుల ఆధ్వర్యంలో ఊరేగించారు.

గ్రామీణ భారత్ బంద్‌కు సంఘీభావం

అనంతపురం క్లాక్‌టవర్, ఫిబ్రవరి 16: దేశ రాజధాని ఢిల్లీలో రైతులు చేస్తున్న ఆందోళనకు దేశ వ్యాప్తంగా చేపట్టిన చేపట్టి గ్రామీణ భారత్ బంద్‌కు రైతుకూలీ సంఘం, ఏఐఎఫ్‌టీయూన్యూ సంఘాలు సంఘీభావం తెలి పాయి. గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా ఏఐఎఫ్‌టీయూ రైతుకూలీ సం ఘం నాయకులు శుక్రవారం స్థానిక ఎన్జీఓ హోం నుంచి ర్యాలీగా టవర్‌క్లాక్, సుభాష్‌రోడ్డు, సప్తగిరి సర్కిల్ వరకు ఎర్రజెండాలతో నిరసన ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు చంద్రశేఖర్, దస్తగిరి, ఏఐఎఫ్‌టీయూ నాయకులు సుధాకర్, నాగభూ షణం, రాజా, స్త్రీవిముక్తి సంఘటన కార్యదర్శి మల్లేశ్వరి, శ్రీలక్ష్మి, వెంకటలక్ష్మి, రాధమ్మ పాల్గొన్నారు.

అనంతపురంరూరల్ : మండలంలోని కందుకూరులో జాతీయ గ్రామీణ బంద్‌ను రైతు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని రోడ్డుపై టైర్లు రోడ్డుకు అడ్డంగా వేసి నిప్పుపెట్టి నిరసన వ్యక్తం చేశారు. రైతు ద్రోహి మోదీని గద్దెదింపాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, నాయకులు నల్లప్ప, శ్రీరాములు, సంజీవ రెడ్డి, రామాంజినేయులు, బ్రహ్మయ్య, శివయ్య, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ఉమామహేష్, మధు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : సీపీఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బ్యాంక్‌లను ముట్టడించారు. రైతు వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, నియోజక వర్గ రైతు సంఘం కార్యదర్శి బండిరామక్రిష్ణ, మండల కార్యదర్శి మర్రి స్వామి, శ్రీనివాసులు, శివ, మునీర్,బాషా, రంగయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండలంలోని శింగనమల, తరిమెలలో గ్రామీణ బంద్ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయల బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిన్నప్పయా దవ్, నాగరాజు, భాస్కర్, సుంకన్న ముధుయాదవ్, నేసేమధు, వెంకటరెడ్డి సూర్యప్రకాశ్, రామాంజినేయలు, ముస్వామి శ్రీనివాసులు పాల్గొన్నారు.

నార్పల : సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహిం చారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కల్లాయప్ప, రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్య దర్శి పెద్దపెద్దయ్య, నారాయణప్ప, సీపీఐ నాయకులు నాగరాజు, సుధాకర్, రామాంజి, సంజీవరాయుడు, శ్రీదేవి పాల్గొన్నారు.

రాప్తాడు : రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వ హించిన గ్రామీణ బంద్ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రవీంద్ర, సీపీఎం పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో మండ లంలోని కల్లూరులో రైతు సంఘం, సీపీఎం నాయకులు బంద్ నిర్వహిం చారు. కార్యక్రమంలో రైతు సంఘం మండలాధ్యక్షులు, కార్యదర్శిలు నల్లప్ప, ఎంఈ రాముడు, ఓబులేసు, ఇస్మాయిల్, నాగమ్మ, రవీజా, వెంకటరాముడు, రాము, నారాయణరెడ్డి, చంద్రమోహన్, లక్ష్మీనారాయణ, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించండి

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 16: జిల్లాలోని మసీదులు, దర్గాలు, శ్మశానవాటికల్లో మౌలిక వసతులు కల్పించాలని జాతీయ బహుళార్థక సంక్షేమ సంఘం ఛైర్మన్ డా. కేఎస్ అబ్దుల్ రజాక్ గఫూర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం మైనార్టీ సంక్షేమశాఖాధికారి రామసుబ్బారెడ్డికి వినతి పత్రం అందజేసిన ఆయన మాట్లాడారు. జిల్లాలో ఎలాంటి ఆదాయం లేని మసీదులు, దర్గాలు, శ్మశాన వాటికలు మౌలిక వసతులు లేక దుర్భరంగా తయారయ్యాయన్నారు. పేద ముస్లిం విద్యార్థులకు మైనార్టీ వాటా కింద వారి చదువులకు ఫీజు రీయింబర్స్ మెంట్ కల్పించాలన్నారు. రంజాన్ మాసం ప్రారంభమవుతున్న క్రమంలో దర్గా లు, ఈద్గాలు, మసీదులలో నీటి సదుపాయం, శుభ్రత పాటించేలా చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు షబ్బీర్ అలీ, మల్లికార్జున యాదవ్, హెల్పింగ్ హ్యాండ్ మెంబర్స్ షబ్బీర్, షౌకత్ అలీ పాల్గొన్నారు.

నేడు యూత్ పార్లమెంట్ జిల్లాస్థాయి పోటీలు

అనంతపురం క్లాక్‌టవర్, ఫిబ్రవరి 16: పార్లమెంట్ భవనంలో జరిగే జాతీయ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్-2024 కార్యక్రమంలో పాల్గొనేందుకు అర్హత కోసం శనివారం జిల్లా స్థాయిలో ఆన్‌లైన్‌లో ప్రసంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి మణికంఠ తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 18-25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ, యువకులు అర్హులన్నారు. ఆసక్తి, అర్హతగల అభ్యర్థులు శనివారం ఉదయం 11గంటలకు నిర్వహించే ఆన్‌లైన్ వర్చువల్ జిల్లా స్థాయి పోటీలో పాల్గొనాలని, మరిన్ని వివరాలకు 98498 71174ను సంప్రదించాలని కోరారు.

కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా ఓబులేసు



అనంతపురం సెంట్రల్, ఫిబ్రవరి 16: బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా ఓబులేసు యాదవ్‌ను నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు పేర్కొన్నారు. శింగనమల నియోజకవర్గ ప్రాంతానికి చెందిన ఓబులేసును బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ రవిరాజ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిమ్మారెడ్డి, పలువురు అభినందించారు.

రామగిరి, ఫిబ్రవరి 16: వెంకటాపురంలో మండంలోని పేరూరు పంచాయతీ దుబ్బార్లపల్లి గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన 40 కుటుంబాల నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో శుక్రవారం సాయంత్రం టీడీపీలోకి చేరారు. ఈ సంద ర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ... వైసీపీలో నాయకుల తీరు సరిగా లేదని, తమకు ఆ పార్టీలో కనీస గౌరవం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి జరగాలంటే పరిటాల సునీతతోనే సాధ్యమని, అందుకే తామంతా టీడీపీ తీర్థం పుచ్చుకున్నామని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, యూనిట్ ఇన్‌చార్జ్ వెంకటేశ్, బూత్ కన్వీనర్ ఓ ఓబుళపతి, కృషిచేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రంగయ్య, ఎస్సీసెల్ నాయకులు సుబ్బరాయుడు, వడ్డె సుబ్బు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక


పరిటాల సునీత సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరుతున్న గ్రామస్థులు

ఖిద్మత్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 16: స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద ఖిద్మత్ ఏ ఖల్క్ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు షామీర్ ఆధ్వర్యం శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఐఎంఎం వ్యవస్థాపకుడు మహబూబ్‌బాషా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిప్పు సుల్తాన్ అభిమాన సంఘం అధ్యక్షుడు జాకీర్, తేజ పాల్గొన్నారు.

అనంతపురం ఇన్‌చార్జ్ ఏవోగా సోమశేఖర్



అనంతపురం అర్బన్ ఫిబ్రవరి 16: అనంతపురం మండల ఇన్‌చార్జ్ ఏవోగా సోమశేఖర్ నియమిస్తూ జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడి రెగ్యులర్ ఏవో శశికళ ఇటీవల మెటర్నిటి సెలవుల్లో వెళ్లారు. దీంతో అనంతపురం ఏడీఏ కార్యాలయంలో టెక్నికల్ ఏవో సాయిలక్ష్మికి ఇన్‌చార్జ్ ఏవో బాధ్యతలు అప్పగించారు. తాజాగా ఆమె మెడికల్ గ్రౌండ్‌పై సెలవులో వెళ్లడంతో గార్లదిన్నె ఏవో సోమశేఖర్‌కు అనంతపురం ఇన్‌చార్జి ఏవో బాధ్యతలు అప్పగించారు.

ముందస్తు అడ్మిషన్లను కట్టడి చేయండి

అనంతపురం విద్య, ఫిబ్రవరి 16: నగరంలోని కొన్ని ప్రైవేట్ స్కూళ్లు అప్పుడే ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించారని, వాటిని కట్టడి చేయాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ యాదవ్, నగర అధ్యక్షుడు మంజు నాథ్, ప్రధాన కార్యదర్శి ఉమామహేష్ ఏడీ నాగరాజుకు వినతి పత్రం అం దజేశారు. ఎలాంటి అనుమతి లేకుండానే నగరంలోని ఓ స్కూ ల్ పేరుతో కొత్తగా నగరంలో పెద్ద పెద్ద హోర్డింగ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశా రని, ఆ స్కూల్ యాజమాన్యం సీబీఎస్ఈ పేరుతో ప్రచారానికి తెరతీసిం దని అన్నారు. కార్పొరేట్ స్కూళ్లు సైతం ముందస్తు అడ్మిషన్ల ప్రారం భించా యన్నారు. ఆ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్ర మంలో ఆ సంఘం నాయకులు హరికృష్ణ, విశ్వనాథ్,హర్ష, వంశీ పాల్గొన్నారు.

నేడు సంగీత విభావరి

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 16: పాతపాటల ప్రేమికుల సమూహం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4.30 గంటలకు హౌసింగ్‌బోర్డు రాజీవ్ చిల్డ్రన్స్ పార్కులోని ఘంటసాల మండపం వద్ద సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు ఆ సమూహం నిర్వాహకులు జీవి రామయ్య, ఓబులదాస్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గాయనీగాయకులు, కళాకారులు, కళాభిమానులు విరివిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

టీడీపీ సీనియర్ నాయకుడి మృతి


చెన్నకేశవులు (ఫైల్)

రామగిరి, ఫిబ్రవరి 16: టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ చెన్నకేశవులు (85) శుక్రవారం మధ్యాహ్నం మరణించారు. అనారో గ్యంతో బాధపడుతున్న ఆయన ఆస్పత్రిలో చికి త్స పొందుతూ మరణించారు. మృతదేహానికి మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి, బీసీసెల్ జిల్లా అ ధ్యక్షుడు కుంటి మద్దిరంగయ్య నివాళులర్పిం చారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం : డీఎంఓ

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 16: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నపుడే రోగాలకు దూరంగా ఉండి.. ఆరోగ్యంగా ఉంటామని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఓబులు సూచించారు. శుక్రవారం స్థానిక అశోక్‌నగర్‌లోని వివిధ కాలనీల్లో ఆయన పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు. డెంగీ జ్వరంతో బాధపడుతున్న ఓ మహిళను పరామర్శించారు. దోమకాటు వల్లే వివిధ రకాల జ్వరాలు సోకుతాయని, అందుకే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

జిల్లా రిజిస్ట్రార్‌గా భార్గవ్

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 16: జిల్లా రిజిస్ట్రేషన్ల శాఖ జిల్లా రిజిస్ట్రార్‌గా భార్గవ్ బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఆయన జాయింట్ సబ్ రిజిస్ట్రార్-1గా పనిచేశారు. గ్రూప్-1 అధికారి హోదాలో జాయింట్ సబ్‌రిజిస్ట్రార్‌గా ఉన్న భార్గవ్ జిల్లా రిజిస్ట్రార్‌గా నియమించారు. కాగా గత కొంతకాలంగా జాయింట్ సబ్ రిజిస్ట్రార్-1 స్థానం ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయలేదు.

జగన్ సిద్ధం సభను అడ్డుకుంటాం :జనసేన


మాట్లాడుతున్న పవన్‌కుమార్

అనంతపురంరూరల్/ రాప్తాడు, ఫిబ్రవరి 16: రాప్తాడులో ఆదివారం నిర్వ హించే వైసీపీ సిద్ధం సభను అడ్డుకుంటామని జనసేన పార్టీ రాప్తాడు నియోజకవర్గం ఇన్‌చార్జ్ పవన్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బళ్లారి రోడ్డు సమీపంలో ఆ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి వెంకటేష్‌తో కలిసి ఆయన మాట్లాడారు. మొదట నియోజకవర్గాన్ని ఏవిధంగా అభివృద్ధి చేశారో చెప్పి.. తర్వాత రాప్తాడులో సిద్ధం సభ నిర్వహించాలని అన్నారు. గతంలో జగన్ రాప్తాడులో నిర్వహించిన సభలో బెంగళూరు దగ్గర్లో ఉన్న ఏపీఐఐటీ పార్క్‌ని అభివృద్ధి చేసే ఐటీ కంపెనీలు ఏర్పాటు చేస్తామన్నారు. తాగునీటికి సంబంధించి రూ.80 కోట్లు మంజూరు చేస్తామన్నారు. తోపుదుర్తి, దేవరకొండ, ముట్టాలకు సంబంధించిన రిజర్వాయర్లను రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని, రాప్తాడుకు సంబంధించిన అన్ని హామీలు నెరవేరుస్తున్నానని చెప్పారని అన్నారు. మరి వాటి పరిస్థితి ఏమైందో స్థానిక ప్రజాప్రతినిధులే చెప్పాలన్నారు. రాప్తాడుకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తరువాతే సిద్ధం సభ జరుపుకోవాలన్నారు. లేదంటే ప్రజలతో కలసి సిద్ధం సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సదాశివణ్, రమేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


అర్చకుడికి నగదు అందజేస్తున్న భక్తులు

నార్పల: స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో లక్ష్మీనరసింహస్వామి దేవాల య నిర్మాణం కోసం బొడపాటి నిరంజన్ నాయుడు శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మేంద్రస్వామికి రూ. 60,116 అందజేశారు. అలాగే ఎలుట్ల గ్రామానికి చెం దిన బాలాపెద్దులు రూ. 25,116 అందజేశారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం :జేసీ

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 16: రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని జాయింట్ కలెక్టరు కేతన్‌గార్గ్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ కమిటీ సమావేశంలో నిర్వహించారు. మొదట ఇటీవల అనారోగ్యంతో మరణించిన జిల్లా కమిటీ ఛైర్మన్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ... రైతుల సమస్యలు తెలుసుకుంటూ వారికి అన్నిరకాలుగా సహకారం అందించి భరోసా కల్పించాలన్నారు. ప్రస్తుతం రబీ పంటలు చేతికొచ్చాయని, ఆ రైతుల నుంచి జొన్నలు, కందులు కొనుగోలు చేయాలని అన్నారు. ఎంత పంట సాగుచేశారు.. ఎంత దిగుబడి వచ్చింది.. తదితర వివరాలు ఆర్‌బీకేలలో ప్రదర్శించాలని ఆదేశించారు. మార్క్‌ఫెడ్, మార్కెటింగ్‌శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. భరోసా కేంద్రాల్లో ఎరువుల బిల్లులు పెండింగ్ ఉంచకుండా ప్రతివారం ఏడీఏలు తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. ఈనెల 21 నుంచి జిల్లాలోని నార్పల, బుక్కరాయ సముద్రం, యల్లనూరు మండలాలల్లో జగనన్న పాల వెల్లువ కింద పాలసేకరణ జరుగుతుందని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులు, కమిటీ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ, పశువర్ధకశాఖ జేడీ సుబ్రహ్మణ్యం, ఉద్యానశాఖ డీడీ రఘునాథరెడ్డి, సివిల్ సప్లై డీఎం రవీంద్ర, వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రథసప్తమి

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 16: రథసప్తమిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లావ్యాప్తంగా వివిధ ఆలయాల్లో పూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఆర్‌ఎఫ్ రోడ్డులోని లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సూర్యప్రభ వాహనంపై వెంకటేశ్వరస్వామిని ఊరేగించారు. హౌసింగ్‌బోర్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయం ఆధ్వర్యం లోనూ స్వామివారిని సూర్యప్రభ వాహనంపై ఊరేగించారు. నగరోత్సవం ముందు ఓం సంగీత నృత్యశిక్షణాలయం నాట్యాచార్యురాలు దేవరకొండ కౌసల్య నేతృత్వంలో మహిళలు, చిన్నారులు కోలాటమాడుతూ, సంప్రదాయ నృత్యాలతో స్వామివారికి నృత్యనీరాజనం పలికారు. అనం తరం ఆలయ కార్యవర్గం దేవరకొండ కౌసల్య బృందాన్ని సత్కరించారు. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మొదటి రోడ్డులోని శారదా బాలికల ఉన్నత పాఠశాలలో రథసప్తమి వేడుకలను నిర్వహించారు. యోగా ఆవశ్యకతను వివరించడంతో పాటు విద్యార్థినులతో యోగాసనాలు చేయించారు.

అనంతపురం కల్చరల్ : హెచ్చెల్సీ కాలనీలోని మంజునాథస్వామి దేవాలయంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ఆవరణంలో శివపార్వతుల ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించి, కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం రుద్రహోమం, పూర్ణాహుతి, మహామంగళహారతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు మఠం బసవరాజు, విజయ్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు. అలాగే రథసప్తమిని పురస్కరించుకుని వివేకానంద యోగా కేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో సామూహిక సూర్యనమస్కారాలను నిర్వహించారు. ఇందులో వివేకానంద యోగాకేంద్ర జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్ రెడ్డి, ఆర్ట్స్ కళాశాల బ్రాంచ్ యోగా మాస్టర్ ఆంజనే యులు, యోగా కేంద్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అనంతపురంరూరల్ : స్థానిక తపోవనంలోని పద్మశాలి కల్యాణ మండపంలో పద్మశాలీయుల ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భద్రావతి, భావనరూషి కల్యాణమహోత్సవాన్ని వైభవంగా నిర్వహిం చారు. అనంతరం ఇటీవల ఉద్యోగ విరమణ పొం దిన వారికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సం ఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పొదరాల రవీంద్ర, జిల్లా అధ్య క్షుడు జింక సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరా ములు, ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు, నగర అధ్యక్షులు రాజశేఖర్, ప్రధానకార్యదర్శి యుగంధర్ పాల్గొన్నారు.




ఆర్‌ఎఫ్ రోడ్డులో సూర్యప్రభ వాహనంపై వెంకటేశ్వరస్వామి, హౌసింగ్‌బోర్డులో కౌసల్య బృందానికి సన్మానం, తపోవనంలో కల్యాణం నిర్వహిస్తున్న పద్మశాలీలు

వైసీపీ ఓటమి ఖాయం

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 16: రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమని, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వైపు రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో నగర కార్యదర్శులు లాల్‌స్వామి, వెంకటరమణ రూపొందించిన 'పవన్ రావాలి.. పాలన మారాలి' పోస్టర్లను ఆవిష్కరించిన ఆయన మాట్లాడారు. నీటి నిజాయితీ, చిత్త శుద్ధి కలిగిన పవన్ కళ్యాణ్‌పై రాష్ట్ర ప్రజలు నమ్మకం పెటుకున్నారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైసీపీ ప్రభుత్వంతో ప్రజలు విసిగి వేసారిపోయారని, రానున్న ఎన్నికల్లో వైసీపీని ఇంటికి సాగనంపి... జనసేన, టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి జనసేన, టీడీపీ ప్రభుత్వ స్థాపనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పొదిలి బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి రాపా ధనుంజయ, నగర కార్యదర్శులు కుమ్మర మురళీ, అంజి, ఆకుల అశోక్, నాయకులు విజయభాస్కర్, బళ్లారి అనిల్, విజయ రాయల్, హరి, ఉదయ్ పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జనసేన నాయకులు

ఉచితంగా తాగునీటి పంపిణీ

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 16: అనంతపురం అర్బన్ పరిధిలోని 30వ డివిజన్ తాగునీటి సమస్య తలెత్తింది. దీంతో శుక్రవారం 30వ డివిజన్‌లోని ప్రజలకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బంగినాగ ఆధ్వర్యంలో ప్యూరిఫైడ్ తాగునీటిని ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, నాగేష్, శ్రీనివాసులు, రవికుమార్ పాల్గొన్నారు.


తాగునీటిని పంపిణీ చేస్తున్న బంగినాగ

సైకోను ఇంటికి సాగనంపే రోజులు దగ్గరపడ్డాయి

● మున్సిపల్ చైర్మన్ జేసీపీఆర్



టీడీపీలో చేరిన వారితో జేసీ ప్రభాకర్‌రెడ్డి

పెద్దపప్పూరు, ఫిబ్రవరి16: రాష్ట్ర అభివృద్ధిని పాతాళంలోకి పడేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపే రోజులు దగ్గరపడ్డాయని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అత్తిరాళ్లదిన్నె, కొట్టాలపల్లి, కమ్మవారిపల్లి, గార్లదిన్నె, బొందలదిన్నె, కొండాపురం, చెర్లోపల్లి, తురకపల్లి గ్రామాల్లో యువచైతన్య బస్సుయాత్రను ఆయన నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు జేసీ ప్రభాకర్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం జేసీపీఆర్ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు కదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైకో పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి లేకుండా పోయిందన్నారు. టీడీపీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అభివృద్ధి కేవలం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని జేసీపీఆర్ తెలిపారు. కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తాతిరెడ్డి లోకనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ గుర్తి రఘునాయుడు, బీసీ రామకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, మండల క్లస్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులునాయుడు, రాంమోహన్‌చౌదరి, శివారెడ్డి, గురుప్రసాద్, రంగస్వామి పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక: మండలంలోని బొందలదిన్నె గ్రామానికి చెందిన 12మంది వైసీపీ కార్యకర్తలు శుక్రవారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. జేసీపీఆర్ వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

రాజధాని ఫైల్స్ సినిమాపై హైకోర్టు తీర్పు వైసీపీకి చెంపపెట్టు



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గంరూరల్, ఫిబ్రవరి 16: రాజధాని ఫైల్స్ సినిమాను విడుదల చేయొద్దని వైసీపీ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే హైకోర్టులో వైసీపీకి చుక్కెదురైందని కళ్యాణదుర్గం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఉమామహేశ్వర నాయుడు అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా రాజధాని కోసం ప్రజల మద్దతుతో 30 వేల ఎకరాలు సేకరించిందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వేల ఎకరాలలో రాజధానికి అంగీకరించిన జగన్మోహన్‌రెడ్డి ఫ్యానుకు మూడు రెక్కలు ఉన్నాయని మూడు రాజధానులు అవసరముందని ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టారని మండిపడ్డారు. ప్రభుత్వ సొమ్ముతో ప్రజలు కట్టిన పన్నులతో సీఎం జగన్మోహన్ రెడ్డిని హీరోగా చూపిస్తూ రూ.100 కోట్లు వృథా చేస్తూ సినిమా తీస్తే తప్పుగా కనిపించలేదన్నారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణ, పార్లమెంట్ కార్యదర్శి తలారి సత్తి, కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లప్ప, క్లస్టర్ ఇన్‌చార్జి మురళి, అధికార ప్రతినిధి రామరాజు, శ్రీరాములు, నగేష్ యాదవ్, టిక్కీ గోవిందరాజులు, లింగా సురేంద్ర, కామక్క పల్లి నాగరాజు, విరుపాక్షి, పోస్ట్ పాలన్న, రోషన్ వలీ, మల్లికార్జున పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ మనక్ అవార్డుకు విద్యార్థిని ఎంపిక



విద్యార్థినికి అభినందన పత్రాన్ని అందిస్తున్న ఉపాధ్యాయులు

విడపనకల్లు, ఫిబ్రవరి 16: మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కే కీర్తన రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ అవార్డుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ గౌడ్ తెలిపారు. అవార్డుకు ఎంపికైన విద్యార్థినిని ఉపాధ్యాయులు సన్మానించి అభినందించారు. స్కూల్ కమిటీ చైర్మన్ తిమ్మారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

యంత్రాలను బయటకు పంపిన పోలీసులు



యంత్రాన్ని తరలిస్తున్న పోలీసులు

యల్లనూరు, ఫిబ్రవరి16: మండలంలోని తిరుమలాపురం గ్రామ సమీపం చిత్రావతినదిలో ఉన్న ఎక్స్‌కవేటర్లను పోలీసులు బయటకు పంపించారు. అనుమతులు చూపించిన తర్వాతనే ఇసుక రవాణా చేపట్టాలని వైసీపీకి చెందిన జడ్పీటీసీ భోగాతి ప్రతాప్‌రెడ్డి అడ్డగించడంతో రవాణా నిలిచిపోయింది. నదిలో ఉన్న వాహనాలు వారం రోజుల నుంచి అలాగే ఉన్నాయి. గురువారం రాత్రి ఇసుక రవాణా జరిగిందని గుర్తించిన పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. నదిలో ఉన్న వాహనాలను సబ్ స్టేషన్ ప్రాంతంలోకి తీసుకువస్తుండగా వీటిని స్టేషన్‌కు తరలిస్తున్నారని భావించిన ఎక్స్‌కవేటర్ల డ్రైవర్లు వాహనాలను దారిలోనే వదిలి వెళ్లిపోయారు. వాటిని లోకల్ డ్రైవర్ల సాయంతో సబ్‌స్టేషన్‌ను వద్దకు తీసుకువచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గుంతకల్లు, ఫిబ్రవరి 16: గుత్తిలోని 220 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు జరుగుతున్న కారణంగా శనివారం గుంతకల్లు మండలంలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో డీఈఈ రంగస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గ్రామాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

గుత్తి: పట్టణంలోపి 220కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

వైసీపీ సేవలో వలంటీర్లు



వైసీపీ ర్యాలీలో పాల్గొన్న వలంటీర్

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 16: ప్రభుత్వ సేవలను ప్రజలకు చేయాల్సిన వలంటీర్లు వైసీపీ సేవలో నిమగ్నమయ్యారు. ఇటీవల మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో వైసీపీ కార్యకర్తల సమావేశంలో వలంటీర్లతో పాటు ఎంఎల్‌ఓ పాల్గొన్నారు. శుక్రవారం గోవిందవాడ గ్రామంలో జగనన్నకాలనీలో ఇం టిస్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ పేరుతో శుక్రవారం సాయంత్రం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి వచ్చారు. దీంతో వైసీపీ నాయకులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వలంటీర్లు పాల్గొన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మెట్టు గోవిందరెడ్డిలకు జేజేలు కొట్టించారు.

రాత్రివేళలో ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ: మండలంలోని గోవిందవాడ గ్రామంలో 411 కుటుంబాలకు వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి చేతుల మీదుగా రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఎలాంటి ప్రొటోకాల్ లేకుండానే జడ్పీటీసీ నీలవేణి, వైస్ ఎంపీపీ రమేష్‌తో పాటు పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు. శుక్రవారం రాత్రి సభను ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ పత్రాలను అందించారు. వైసీపీ ఎమ్మెల్యే కాపు రామచంద్రా రెడ్డిని కూడా ఈ సమావేశానికి ఆహ్వానించలేదు. వలంటీర్లు, ఎంఎల్‌వో నుంకేష్ సభలో పాల్గొన్నారు.

వైసీపీ అరాచకపాలనపై తిరగబడదాం

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఉమా

కళ్యాణదుర్గం , ఫిబ్రవరి 16: వైసీపీ అరాచక పాలనపై ప్రజలు తిరగబడేందుకు సిద్ధంగా వున్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పీటీఆర్ పల్లి తండా గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ప్రజావేదికలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో దోపిడీ, అక్రమాలు, అవినీతి, దౌర్జన్యాలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

అసమర్థ ప్రభుత్వాన్ని గద్దెదించుదాం



పాల్వాయి గ్రామంలో కరపత్రాలు అందజేస్తున్న ఉన్నం, టీడీపీ నాయకులు

అసమర్థ ప్రభుత్వాన్ని గద్దెదించుదామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయచౌదరి తెలిపారు. శుక్రవారం మండలంలోని పాల్వాయి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చీరలు పంపిణీ చేశారు. ఉన్నం వరలక్ష్మీ, గోళ్ల వెంకటేశులు, డీకే రామాంజనేయులు పాల్గొన్నారు.

సైకో జగన్‌ని సాగనంపాలి



పెద్దొడ్డి గ్రామంలో వెంకటశివుడు ఆధ్వర్యంలో...

గుత్తిరూరల్: సైకో జగన్‌ని ఇంటికి సాగనంపాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్ అన్నారు. మండలంలోని పెదొడ్డి, అనగానిదొడ్డి గ్రామాల్లో శుక్రవారం టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలసి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పథకాల గురించి మహిళలకు వివరించారు. టీడీపీ గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, తెలుగు యువత మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు టీడీపీ నాయకులు, కాశీరెడ్డి, రంగా, వెంకటశివుడు, నరేష్, మోహన్, సంజీవులు, మహానంది, లాలుస్వామి పాల్గొన్నారు.



పీటీఆర్ పల్లిలో కరపత్రాలు పంచుతున్న ఉమామహేశ్వరనాయుడు

వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదాం

గుత్తిరూరల్: వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని టీడీపీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు పత్తి హిమబిందు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ధర్మాపురం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు నారాయణ, రాము, రామానాయుడు, రవి, గోపి, జగన్, రామయ్య, కదిరెప్ప, చాగంటి గోవిందురాజులు, మనోహర్, జానికి, మాధవి, అరుణ, రాధ పాల్గొన్నారు.



ధర్మాపురంలో కరపత్రాలు ప్రదర్శిస్తున్న హిమబిందు, ప్రజలు

12 గంటలైనా తెరుచుకోని సచివాలయం



సచివాలయ తలుపులు తెరవకపోవడంతో వెల్ఫేర్ అసిస్టెంట్‌తో పాటు వేచివున్న ప్రజలు

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 16: గ్రామసచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు. మధ్యాహ్నం 12 గంటలైనా ఒక వెల్ఫేర్ అసిస్టెంట్, అసిస్టెంట్ అధికారి తప్ప ఇతర సిబ్బంది ఎవరూ రాకపోవడంతో ప్రజలు సచివాలయంలో పనులు జరగవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గోనేహాళ్ గ్రామ సచివాలయం 12 గంటలైనా సచివాలయ తలుపులు తెరవకపోవడంతో ప్రజలు పనుల కోసం వచ్చి అక్కడే వేచి ఉన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఉద్యోగులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

యువత ఓటు ప్రాముఖ్యత తెలుసుకోవాలి

గుంతకల్లుటౌన్,ఫిబ్రవరి16: ఓటు ప్రాముఖ్యత తెలుసుకోవడంలో యువత పాత్ర కీలకమని అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ అన్నారు. పట్టణంలోని శ్రీవివేకానంద ఎంబీఏ,ఎంసీఏ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఓటర్ ఎడ్యుకేషన్, స్వీప్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో ఓటింగ్‌లో అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం యువతకు ఓటు ప్రాధాన్యతపై క్విజ్, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కళాశాల కరస్పాండెంట్ ఓంకారప్ప, రాయల్‌రంగ, సాకే రాజా, మహేంద్ర, పవన్, మంజుల, నందిత, దివ్య, తేజ పాల్గొన్నారు.

ఉద్యోగులపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

యాడికి, ఫిబ్రవరి16: ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేయని ప్రభుత్వ వైఖరిపై శుక్రవారం నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ 12వ పీఆర్సీలో మధ్యంతర భృతిని తక్షణమే చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రెండు కొత్త డీఏలను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌జీఓ సెక్రటరీ రాంప్రసాద్‌గౌడ్, జేఏసీ సభ్యులు మద్దిలేటి, నారాయణస్వామి, యేసు, దాసు, స్వర్ణలత, రజిని, సబియా, వరలక్ష్మి, శిరీష పాల్గొన్నారు.

సీఎస్‌డీటీని కలిసిన అంగన్‌వాడీ టీచర్లు

తాడిపత్రి, ఫిబ్రవరి 16: అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన సరుకుల్లో కోతతో పాటు ప్రీస్కూళ్లకు సరుకులు సరఫరా కాకపోవడంపై శుక్రవారం సీఎస్‌డీటీ రాజాను అంగన్‌వాడీ టీచర్లు కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఆంధ్రజ్యోతిలో శుక్రవారం ప్రచురితమైన సరుకుల్లో కోత కథనంపై ఐసీడీఎస్ అధికారులు స్పందించారు. ఆయా సెంటర్లకు ఏమేరకు కోత విధించారో వివరాలు అందించాలని అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు. మరోవైపు సూపర్‌వైజర్ల సూచనల మేరకు సీఎస్‌డీటీ రాజాను అంగన్‌వాడీ టీచర్లు కలుసుకొని పరిస్థితిని వివరించారు.

నేడు 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ'

విడపనకల్లు, ఫిబ్రవరి 16: మండలంలోని గడేకల్లులో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ టీడీ చిన్న మారయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు.

నెట్టికంటి సన్నిధిలో ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్



చైర్మన్ హరినాథ్‌ను సన్మానిస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు

గుంతకల్లు, ఫిబ్రవరి 16: ఎండోమెంట్ శాఖ ట్రిబ్యునల్ చైర్మన్, రిటైర్డు న్యాయాధికారి కేవీఎల్ హరినాథ్ కసాపురంలోని నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో పూజలు చేశారు. శుక్రవారం ఉదయం దేవస్థానానికి వచ్చిన ఆ యనను ఆలయ ఈఓ వై. భద్రాజీ ఆధ్వర్యంలో అధికారులు, అర్చకులు సాదరంగా ఆహ్వానించి స్వామివారి దర్శనం కల్పించారు. నామార్చనలు చేయించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన్ను స్వామివారి శాలువతో సన్మానించి, ఆశీర్వచనం పలికి, ప్రసాదాలను అందజేశారు. ఆలయ ఏఈఓ మల్లికార్జున, సూపరింటెండెంటు వెంకటేశులు, ప్రధాన అర్చకులు అనంతాచార్యులు, రాఘవాచార్యులు పాల్గొన్నారు.

కోలాహలంగా ఉట్ల పరుష



ఉట్లమాను ఎక్కేందుకు పోటీపడుతున్న యువకులు

కుందుర్పి , ఫిబ్రవరి 16: కుందుర్పిలోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి రథోత్సవంలో భాగంగా శుక్రవారం ఉట్లమాను పరుష కోలాహలంగా సాగింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉట్లమాను ఉత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలతో పాటు స్థానికంగా పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉట్లమాను ఎక్కేందుకు యువకులు పోటీపడ్డారు. అదే గ్రామానికి చెందిన వినయ్ అనే యువకుడు ఉట్లమాను ఎక్కి విజేతగా నిలిచాడు.

ఘనంగా ఆంజనేయస్వామి రథోత్సవం



ఆంజనేయస్వామి రథాన్ని లాగుతున్న భక్తులు

డీ.హీరేహాళ్, ఫిబ్రవరి 16: మండలంలోని కల్యం గ్రామంలో శుక్రవారం ఘనంగా ఆంజనేయస్వామి రథోత్సవం నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయంలో మూడురోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడవ రోజు రథోత్సవం సందర్భంగా స్వామివారిని ప్రత్యేక పూలు, ఆభరణాలతో అలంకరించారు. తిరిగి సాయంకాలం రథాన్ని గజమాలలతో అలంకరించి డప్పు వాయిద్యాల నడుమ గ్రామ వీధుల గుండా భక్తులు లాగారు. ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో బందోబస్తు పర్యవేక్షించారు.

వైభవంగా సుంకులమ్మ రథోత్సవం



సుంకులమ్మ రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కణేకల్లు, ఫిబ్రవరి 16: మండలంలోని మాల్యం గ్రామంలో వెలసిన సుం కులమ్మదేవి రథోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. స్థానిక హెచ్చె ల్సీ కాలువపై వెలసిన అమ్మవారి ఆలయం నుండి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గ్రామ పురవీధులలో ఊరేగించారు. వేలాది మంది భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

అక్రమ మద్యం పట్టివేత

కళ్యాణదుర్గంరూరల్, ఫిబ్రవరి 16: మండల పరిధిలోని నారాయణపురం వద్ద కర్ణాటక నుంచి తరలిస్తున్న అక్రమ మద్యాన్ని స్పెషల్ పార్టీ, సెబ్ సంయుక్తంగా దాడులు నిర్వహించి పట్టుకున్నారు. సెబ్ అధికారులు తెలిపిన వివరాల మేరకు కర్ణాటకలోని పాతప్ప గుడి నుంచి బెళుగుప్పకు ద్విచక్రవాహనంలో ఓ వ్యక్తి 288 టెట్రా ప్యాకెట్లను తరలిస్తుండగా సమాచారం అందుకున్న సెబ్ అధికారులు దాడి చేసి ఓ ద్విచక్రవాహనాన్ని, వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారన్నారు. ద్విచక్రవాహనం సీజ్ చేసి నిందితుడిని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. మద్యం విలువ రూ. 12 వేలు వుంటుందని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

రాయదుర్గం, ఫిబ్రవరి 16: వేదవతి-హగరి నది నుంచి అక్రమంగా పట్టణానికి ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సెబ్ అధికారులు అదుపులో తీసుకుని పోలీసులకు అప్పగించారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారని నిర్ధారించి ఒక్కో ట్రాక్టర్‌కు రూ 10 వేల చొప్పున జరిమానా విధించారు.

భక్తిశ్రద్ధలతో రథసప్తమి

పలు ఆలయాల్లో రథసప్తమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉరవకొండ మండలం బూదగవిలో వెలసిన సూర్యనారాయణ ఆలయంలో ఉదయం నుంచే భక్తులు పోటెత్తారు. స్వామివారిని దర్శించుకునేందుకు బారులుతీరారు. ఛాయా, ఉషా సమేత సూర్యనారాయణ స్వామి కల్యాణాన్ని భక్తుల నడుమ వైభవంగా నిర్వహించారు. పెన్నహోబిలం నరసింహస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్ల కల్యాణం కమనీయంగా సాగింది. కసాపురం నెట్టికంటి ఆలయంలో స్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. గుంతకల్లు వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారు సూర్యప్రభ వాహనంపై దర్శమిచ్చారు. - ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్



బూదగవిలో ప్రత్యేక అలంకరణలో సూర్యనారాయణుడు



స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



సూర్యనారాయణుడి కల్యాణం...



గుంతకల్లు: గరుడ వాహనంపై నెట్టికంటుడు





పెన్నహోబిలంలో గరుడ వాహనంపై లక్ష్మీనరసింహుడు, స్వామివారి కల్యాణం..



గుంతకల్లు: సూర్యప్రభ వాహనంపై వేంకటేశ్వరుడు

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

యాడికి, ఫిబ్రవరి 16: మండలంలో శ్రీకృష్ణదేవరాయల జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యాడికిలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి బలిజసంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు హరినాథ్ బాబు, చంద్రమోహన్, క్రిష్ణ, రామాంజి, నారాయణస్వామి, శ్రీనివాసులు, రంగా, రాయుడు, యుగంధర్, చిన్న పాల్గొన్నారు. రాయలచెరువులో శ్రీకృష్ణదేవరాయల చిత్రపటం వద్ద బలిజ సంఘం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం: శ్రీకృష్ణదేవరాయల జయంతిని శుక్రవారం పట్టణంలోని బలిజ కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించారు. బలిజ సంఘం అధ్యక్షులు రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ప్రధాన కార్యదర్శి కోదండ సత్తి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, కౌన్సిలర్ బండి అజయ్, అలివేలు శ్రీనివాసులు, నల్లపూల వెంకటేశులు, సంపత్‌కుమారి, ఎద్దుల పవన్ పాల్గొన్నారు.



తాడిపత్రిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న బలిజ సంఘం నాయకులు

గుంతకల్లుటౌన్: బలిజ సంఘం అధ్యక్షుడు పూలరమణ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల 553వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక 60 అడుగుల రోడ్డులోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుంతకల్లు బలిజ సంఘం సభ్యు లు సీ గోవిందరాజులు, తులువ సంజీవరాయుడు, చిప్పగిరి సత్య, పూలమల్లికార్జున, మునిశ్వరప్ప, రంగ, గోపాల్, కృష్ణారెడ్డి, వెంకటేష్, శీనా, మహిళా విభాగం సభ్యులు వక్కల ఉమా, వనజ, లత, భవాని,శాంత, పాల్గొన్నారు.

ప్రధాని మోదీని గద్దె దింపాలి

కార్మిక వ్యతిరేక చట్టాలు అవలంభిస్తున్న ప్రధాని మోదీని గద్దె దింపాలని పలు ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం దేశవ్యాప్త గ్రామీణ బంద్‌కు మద్దతుగా పలు మండలాల్లో బంద్ పాటించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీలు, ధర్నాలు, దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాలు నిర్వహించారు. పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలను బంద్ చేయించారు. సీపీఐ, సీపీఎం, సీఐటీయూ, ఏఐటీయూసీ తదితర సంఘాలు బంద్‌లో పాల్గొన్నాయి. నాయకులు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతుల ఆత్మహత్యలను నివారించాలని కోరారు.

- ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్



గుంతకల్లులో ర్యాలీ చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు



ఉరవకొండలో...



విడపనకల్లులో బ్యాంకు అధికారికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం



పామిడిలో నిరసన ప్రదర్శన



పుట్లూరులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం..



గుత్తిలో...



తాడిపత్రిలో రోడ్డుపై బైఠాయింపు..



డీ హీరేహాళ్‌లో కార్యాలయానికి తాళం వేస్తున్న నాయకులు